

# విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 06-08-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 40 సంచిక : 325 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్రంలో తొలి డిజిటల్ అంగన్ వాడీ

# కేంద్రం ప్రారంభం

**- తానా ఆర్థిక సహాయంతో అంగన్‌వాడీ భవనాలు, డిజిటల్ టీచింగ్ ఎయిడ్స్**

**- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం : రాష్ట్రంలోనే తొలిసారిగా భీమిలి నియోజకవర్గం నేరేళ్ల వలస గ్రామంలో డిజిటల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించడంజ జరిగిందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆర్థిక సహాయంతో భీమిలి మండలన నేరేళ్లవలస గ్రామంలో నిర్మించిన డిజటలం అంగననవాడీ భవనాన్ని, రూ. 3 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రీ -స్కూల్ డిజిటల్ తరగతిని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ డిజిటల్ తరగతుల ఏర్పాటుకు, శ్మసానవాటికల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించేందుకు తానా ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. తానా అందచేసే ఆర్థిక సహాయంతో ఏడువేల అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు మిగతావాటిన దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దనున్నామని మంత్రి తెలిపారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసేందుకు తమ సంఘం ఆర్థిక సహాయం చేసిందన్నారు. మరో 800 పాఠశాలలకు ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం, తానా లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్మించే పాఠశాలల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిరక్షించుకుంటూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

**గర్భిణీలకు శీమంతాలు....**

తల్లిపాలు వారోత్సవాలను పురస్కరించుకొని నేరేళ్లవలస గ్రామంలో నిర్వహించిన శీమంతాలు, అమృత హస్తం పథకం క్రింద పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. గర్భిణీలకు,

తరువాయి 2లో

## 13వ ఉపరాష్ట్రపతిగా

# వెంకయ్యనాయుడు

- పలువురు ప్రముఖుల అభినందనలు
- వెంకయ్య స్వగ్రామంలో సంబరాలు
- రాజ్యసభ సభ్యుడే రాజ్యసభ చైర్మన్ కావడం ఇదే ప్రథమం
- ఈ నెల 11న ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకూ పార్లమెంట్ ఆవరణలో ఓటింగ్ జరిగింది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఓటేశారు. అనంతరం కౌంటింగ్ చేపట్టారు. ఆ తర్వాత వెంకయ్యను విజేతగా ప్రకటించారు. ఒక రాజ్యసభ సభ్యుడే రాజ్యసభ చైర్మెన్ కావడం ఇదే ప్రథమం. వెంకయ్య గెలుపుతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా బిజెపి పాలిత, ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. 13వ ఉపరాష్ట్రపతిగా ఈ నెల 11న వెంకయ్య ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వెంకయ్యనాయుడు 272 ఓట్ల భారీ మెజారిటీతో గోపాల్‌గాంధీ పై గెలుపొందారు. వెంకయ్యనాయుడుకి 516 ఓట్లు రాగా, గోపాల కృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి

తరువాయి 2లో

## ఆ ఒక్కటి చాలు...

**అన్ని సవాళ్ళు పటాపంచలు : మోదీ**



న్యూఢిల్లీ : ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళ పరిష్కారానికి ఏకైక మార్గం చర్చలేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఉగ్రవాదం నుంచి మొదలుపెట్టి వాతావరణ మార్పుల వరకు అనేక సమస్యలు ప్రపంచాన్ని వేధిస్తున్నాయని, వీటిని చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించుకోగలమని తెలిపారు. ఘర్షణ నివారణ, పర్యావరణ అవగాహనలపై అంతర్జాతీయ కార్యక్రమం సంవాద్ రెండో సంచికకు పంపించిన ఓ వీడియో సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

పరస్పర

తరువాయి 2లో

## నాకు ఓటేసిన అందరికీ కృతజ్ఞతలు

### : జీకే గాంధీ



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ఎన్నికల్లో తనకు ఓటేసిన అందరికీ ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాల్‌కృష్ణ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. విపక్ష పార్టీలు ఉమ్మడిగా చక్కటి సత్తా చూపుతాయని తాను అంచనా వేశానట్టే

తరువాయి 2లో

## జగన్‌కు మానసిక వైద్యం జైలులోనే జరగాలి

### ఎమ్మెల్యే వంగలపూడి అనిత



విశాఖసిటీ : ఫ్యాక్షనిస్టుల ఫ్యామిలీలో పుట్టిన జగన్‌మోహన్‌రెడ్డికి ఫ్యాక్షనిస్టు లక్షణాలు సంపూర్ణంగా వున్నాయని, తమ తాత వైఎస్.రాజారెడ్డి అతిభయంకరమైన ఫ్యాక్షనిస్టు వారసత్వాన్ని వైఎస్.జగన్ పునికిపుచ్చుకున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆరోపించారు. నంద్యాల బహిరంగసభలో వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాక్యలపై స్పందిస్తూ స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ విద్రోహ చర్యలను ప్రేరేపిస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాక్షనిస్టు అని, అతనికి మతి భ్రమించి మాట్లాడుతున్నారని అనిత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి

తరువాయి 2లో

## కాంగ్రెస్ రహిత భారత్ బీజేపీ పగటికల



న్యూఢిల్లీ: కాంగ్రెస్ రహిత భారత్ (కాంగ్రెస్ ముక్త్ భారత్)కు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఎంత మాత్రం విజయవంతం కావని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రం ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. గుజరాత్‌లో రాహుల్ గాంధీ కాన్వాయ్‌పై జరిగిన దాడిని ట్విట్టర్‌లో చిదంబరం ప్రస్తావిస్తూ, 'తిట్టిపోయడాలు, తప్పుడు ఆరోపణలు, నిరసనలను అణిచివేయడం, ఇప్పుడు హింసాకాండ. ఎన్నిచేసినా కాంగ్రెస్ రహిత భారత్ కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఫలవంతం కానేరవు' అని ఆయన అన్నారు. రాహుల్‌పై జరిగిన దాడిని బీజేపీ జాతీయ నాయకత్వం ఎందుకు ఖండించడం లేదని మరో ట్వీట్‌లో చిదంబరం ప్రశ్నించారు. రాహుల్ కాన్వాయ్‌పై గుజరాత్‌లో జరిగిన దాడిపై కాంగ్రెస్ శనివారం నాడు తీవ్ర స్థాయిలో ఆరోపణలు, నిరసనలకు దిగింది. రాహుల్‌పై 'హత్యాయత్నం' జరిగిందని కాంగ్రెస్ మండిపడింది. ప్రత్యర్థి నేతలపై హింస, బెదరింపులు, భౌతిక దాడులకు దిగడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు పరిపాటైందని, రాహుల్‌పై జరిగిన దాడికి కేంద్రం, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్

తరువాయి 2లో

## టేకిట్ ఈజీ



మీరూ సీఎం దృష్టిలో పడాలనుకుంటే ఏదో సమస్యపై స్పందించి పాదయాత్ర చేయండి సార్!!

# జగన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై కాల్చి చంపాలి అని ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ విశాఖలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న జగన్ విచక్షణ కోల్పోయి మాట్లాడారని మండిపడుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నేర చరిత్ర కలిగిన జగన్ రాజకీయాలకు సరిపోడంటూ ఆయన దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. జగన్‌లో చనిపోయిన మానవత్వానికి అంతిమ యాత్ర అంటూ తెదేపా కార్యకర్తలు యముడు, చిత్ర గుప్తుడి వేషధారణలు ధరించి దున్నపోతుపై వచ్చి జగన్‌ను తీసుకెళ్తున్నట్లు వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేస్ ఎంవీవీఎస్ మూర్తి,

తరువాయి 2లో



# అనుమతి ఇచ్చిన రీచ్‌ల నుండి ఇసుక తరలింపు అడ్డుకుంటే చర్యలు



**- అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలి : ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం**

**- రోడ్లు, పట్టణ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష - జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్**

విజయనగరం : జిల్లాలో అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్‌ల నుండి ఇసుక తరలింపును ఎవరైనా అడ్డు కుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండగా వివిధ ప్రభుత్వ పనులకు ఇసుకను తీసుకువెళ్లకుండా ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం, ఇతరులు అడ్డుకోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇసుక తీసుకువెళ్లకుండా అడ్డుకుంటున్నట్టు ఫిర్యాదులు వస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. మునిసిపాలిటీల చేపడుతున్న రోడ్ల విస్తరణ, ఇతర పనులకు గజపతినగరం సమీపంలోని లోగిశ నుండి ఇసుక తరలిస్తుండగా కొందరు అడ్డుకుంటున్నట్టు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ విధానానికి భిన్నంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక విధానంపై అధికారులు, యంత్రాంగంలో ఇప్పటికీ స్పష్టత లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులపై కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించారు.

జిల్లా కేంద్రంలో మునిసిపాలిటీ, రోడ్లు, భవనాలశాఖ, ఉడా ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఆయా రోడ్ల విస్తరణలో ఉన్న సమస్యలను అధికారులు వివరించారు. వి.బి.రోడ్డు నుండి అయ్యన్నపేట వరకు విస్తరించనున్న ఆర్ అండ్ బి రోడ్డుపై రోడ్లు, భవనాలు, మునిసిపల్ అధికారులు సంయుక్త సర్వేను మంగళవారం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పార్వతీపురంలో నిర్మిస్తున్న వంతెన వచ్చే మార్చి నాటికి పూర్తవుతుందన్నారు. అక్కడ పనులను చేసేందుకు వీలుగా ట్రాఫిక్‌ను మళ్లించేందుకు పోలీసులతో చర్చించాలని కలెక్టర్ సూచించారు. బైపాస్ రోడ్డు భూసేకరణపై కలెక్టర్ ఆర్డీఓతో సమీక్షించారు. పూర్ణపాడు-లాభేశు వంతెనను వచ్చే జూలై నాటికి పూర్తిచేససేందుకు కాంట్రాక్టర్ అంగీకరించినట్లు పంచాయతీరాజ్ ఇ.ఇ. శ్రీనివాస్ వివరించారు. జిల్లా కేంద్రంలో నిర్మిసస్తున్న వెటర్నరీ పోలీక్లినిక్‌ను సెప్టెంబరు నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బలిజిపేట మండలం నారాయణపురం వద్ద వంతెన నిర్మాణంపై కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలిసారి టెండరు ప్రకటనకు స్పందన రాలేదని, రెండో విడతగా టెండరు పిలుస్తున్నట్టు ఇ.ఇ.తెలిపారు. జిల్లాలో నబార్డు- ఆర్.ఐ.డి.ఎఫ్. కింద 38 రోడ్డు పనులకు రూ.71 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, ఇంకా అనుమతులు రావలసి వుందని ఇ.ఇ. శ్రీనివాస్ వివరించారు.

తోటపల్లి ప్రాజెక్టు పనులు, సాగునీటి సరఫరాపై కూడా కలెక్టర్ సమీక్షించారు. ఈ ఏడాది 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని 600 చెరువులను నింపుతున్నట్టు ఎస్.ఇ. తిరుమలరావు వివరించారు. ఈ నెలాఖరుకు కాల్వ చివరి భూముల వరకు నీరందించనున్నట్లు చెప్పారు. జిల్లాలో తరచుగా విద్యుత్‌కు అంతరాయాలు జరుగుతున్నట్టు పలువురు పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేస్తున్నారని కలెక్టర్ ఇపిడిసిఎల్ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో పది విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామని, వీటి నిర్మాణంతో విద్యుత్ అంతరాయాల సమస్య ఉండదని డి.ఇ. తెలిపారు. శిల్పారామం, కోట సుందరీకరణ పనులపై పర్యాటక అధికారిణి అనిత వివరించారు. సమావేశంలో సిపిఓ విజయలక్ష్మి, డి.ఆర్.ఓ. ఆర్.ఎస్.రాజ్‌కుమార్, బొబ్బిలిలో రోడ్డు విస్తరణ పనులపై కూడా కలెక్టర్ ఆర్‌డిఓ, రోడ్లు బవనాల అధికారులతో సమీక్షించారు. ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయం లో వర్క్ షాప్





విశాఖపట్నం : జిల్లా ఎస్. పి. రాహుల్ దేవ్ శర్మ ఐ. పి. ఎస్. జిల్లా పోలీసు కార్యాలయం లో వర్క్ షాప్ ఆన్ ఎన్. డి. పి.ఎస్.యాక్ట్‌నిర్వహించార. దీనికి ముఖ్య అతిధిగా వెంకటేశ్వరరావు ఐ. పి. ఎస్. ఐ. జి. పి., డైరెక్టర్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్, సీహెచ్. శ్రీకాంత్ ఐ. పి. ఎస్., డి. ఐ. జి. విశాఖపట్నం రేంజ్ పాల్గొన్నారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి పండించడం, రవాణా చేయడం,గంజాయి కేసులలో శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవడం పై చర్చించు కున్నారు. దానికి అనుగుణంగా గంజాయిని అరికట్టడానికి త్వరలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నారు. గంజాయి పంట, రవాణా, గంజాయి విత్తనాలు సప్లై, గంజాయి రవాణా చేయు మార్గాలు,మధ్యవర్తుల గుర్తింపు, వీటిని అరికట్టడానికి చెక్ పోస్టులు ఏర్పాటు పై గాంజాయి ఎఫెక్ట్ టెడ్ పోలీసు అధికారులుతో మాట్లాడేరు.

డి. ఐ. జి. మాట్లాడుతూ ఎస్. పి. గంజాయి పై ఇలాటి వర్క్ షాప్ నిర్వహించడం మంచిది అన్నారు. ఎక్సైజ్ మరియు పోలీసులు అభిప్రాయాలు పంచుకోవడం వలన మన లోటుపాట్లు తెలుస్తాయి అన్నారు. జిల్లా పోలీసులు ఈ సంత్సరంలో గంజాయి స్మగ్లింగ్ పాల్పడుతున్న బాబాను పట్టుకోవడం జిల్లా పోలీసుల నిబద్ధతకు నిదర్శనం అన్నారు. గంజాయి రవాణాలో అమాయక గిరిజనులు డబ్బుకు ఆశపడి పోలీసు కేసులలో దొరుకుతున్నారు.వీరి వెనుకున్న కింగ్ పిన్లను పట్టుకోవలన్నారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ మాదకద్రవ్యాల చట్ట ప్రకారం నమోదు చేస్తున్న కేసులలో నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేని విధంగా దర్యాప్తు చెయ్యవలెనని ఆదేశించారు. దర్యాప్తు లో లోటుపాట్లు పైన చర్చించినారు. డ్రోన్ లతో గంజాయి పంట గుర్తించి పంట నాశనం చేయడానికి కెమికల్ స్ప్రే వాడడం, డాగ్స్ తో గంజాయిని గుర్తించడం, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల వలన గంజాయి పంటను నిర్మూలించడం కొన్ని ఇబ్బందులు ఉన్నాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో జి. శ్రీకాంత్ అదనపు ఎస్. పి. పరిపాలన, ఐశ్వర్య రాస్తోగి ఐ. పి. ఎస్.,ఏ. ఎస్. పి. నర్సీపట్నం, అనిల్ పులపాటి డి.ఎస్.పి. చింతపల్లి, మహేంద్ర మాతే డి.ఎస్.పి.పాడేరు, కె. వి. రమణ డి.ఎస్.పి.,అనకాపల్లి, బాబ్జిరావు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిభిషన్ ఎక్సైజ్, లీగల్ ఎక్సుర్ట్సు రాఘవరావు, రామకృష్ణ టి. సీతారాం ఇన్స్పెక్టర్, జి. ప్రేమకుమార్ ఎస్.ఐ డి.సి.ఆర్.బి. మరియు సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# రహదారికి మోక్షం కల్పించిన మాజీ వైస్ ఎంపీపీ రాజబాబు



కాకినాడ : కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామంలో స్వామినగర్ నుండి గంగనాపల్లికి వెళ్లే రహదారి నిత్యం వర్షంనీరు చేరి చిన్నపాటి చెరువును తలపించడంతో వాహనదారులు, పాదచారుల ప్రయాణం నరకంగా మారడంతో స్పందించిన మాజీ వైస్ ఎంపీపీ ముమ్మిడి రాజబాబు వెంటనే ట్రాక్టర్లతో మట్టిని తరలించి 2 కి.మీ. పొడవు రోడ్డు వేయిచడం జరిగింది. సీసీ రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ప్రయాణించడానికి వీలు లేకుండా ఉండేదని, మాజీ వైస్ ఎంపీపీ రాజబాబు దృష్టికి తీసు కొని వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి నీట మునిగిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించడం ఆనందంగా ఉందని ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ అంబటి జీవన్‌కుమార్, ఎంపీటీసీలు కుర్రా సత్యవేణి, పచ్చిమాల సుజలశ్రీ, ఇరిగేషన్ అధికారి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోబోల మైకోపై గ్లోబల్ డిజిటల్ వ్యాసరచన పోటీల్లో

# జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం : భారతదేశంలో మొదటిసారిగా పిల్లలకు స్నేహితుడిగా ఉండే కృత్రిమ మేధ కలిగిన రోబో మైకో గ్లోబల్ డిజిటల్ వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 7వ తరగతి విద్యార్థికి ఆదిలక్ష్మీ బహుమతి డబ్ల్యూఎన్ఎస్ సంస్థ అందించింది. ప్రపంచ వ్యాప్తంగా బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ సేవలనందించే సంస్థ డబ్ల్యూ ఎన్ఎస్ లిమిటెడ్ సామాజిక బాధ్యత కలిగినది. ఈ సందర్భంగా సిఇఒ కేశవ్ ఆర్ మురుగేష్ మాట్లాడుతూ మైకోను పంపిణీ చేయడం ద్వారా పిల్లలకు సంపూర్ణమైన అభ్యాస పద్ధతిని విప్లవాత్మకంగా అందించాలని డబ్ల్యూసిఎఫ్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. డిజిటల్ విద్య నేర్చుకొవడంలో అధునిక పద్ధతులకు సంబంధించి ఒక చక్కటి సులువైన దారిని మేము సృష్టించాలనుకుంటున్నామన్నారు. రోబోటిక్స్‌లో లోతైన నేపద్యం కలిగిన ముగ్గురు ఐఐటి సభ్యుల బృందం ఈ మైకోను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మైకోతో ముఖాముఖి ద్వారా టెలివిజన్, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ లేదా టాబ్లెట్ ద్వారా నేర్చుకునే కంటే ఎక్కువగా పిల్లలు నేర్చుకోగలుగుతారన్నారు. మైకో రోబోలపై దురాభిప్రాయాన్ని తొలగించి పిల్లలు డిజిటల్‌ను వేగంగా స్వీకరించేందుకు సహాయ పడుతుందన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

**- చట్టం తెలుసుకోండి - కోరి చిక్కులు తెచ్చుకోకండి -జిల్లా జడ్జ్ జస్టిస్ గిరిధర్**

విజయనగరం : ప్రభుత్వ పథకాల అమలులో ఎవ్వరు నిర్లక్ష్యం వహించవద్దని, చట్టశీ తెలియదంటే కుదరదని, అనవసరంగా కోరి చిక్కులు తెచ్చుకోవద్దని, జిల్లా జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవా ప్రాదికారిక సంస్థ చైర్మన్ జస్టిస్ ఆలపాటి గిరిధర్ హితవు పలికారు. శనివారం, జిల్లా న్యాయ సేవా ప్రాదికారిక సంస్థ ఆద్వర్యంలో న్యాయ సేవా భవన్ లో జిల్లా అధికారులతో నిర్వహించిన ంవఅంఉఇయ్ఆశీఅ కార్యక్రమంలో జిల్లా జడ్జ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నప్పటికీ, కొంతమంది వ్యక్తుల వల్ల కొంతమంది లబ్దిదారులు ఫలాలు పొందలేకపోవటం దారుణమన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు చైతన్యవంతులై క్రింది స్థాయిలో లోపాలు లేకుండా పథకాలు అమలుకు కృషి చెయ్యాలన్నారు. జిల్లాలో అనేకమంది అధికారులు కష్టపడి పని చేస్తున్నారని, ఐతే కొంతమంది ప్రాథమిక భాద్యతలు విస్మరించటం వల్ల అనవసరంగా కోరి చిక్కులు తెచ్చుకుంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో జాతీయ న్యాయ సేవ ప్రాదికారిక సంస్థ ఆదేశాల మేరకు ంవఅంఉఇయ్ఆశీఅ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం సక్రమంగా అందించాల్సిన్దేనని జిల్లా జడ్జ్ స్పష్టం చేసారు. ఎవరైనా తప్పు చేస్తే, అది తెలిసి కూడా ఉదాసీనతగా వ్యవహరించిన అధికారులు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేసారు. అదేవిధంగా, కొన్ని పాటశాలల్లో, కొన్ని ఆసుపత్రులల్లో ఒకరి బదులు, వేరొకరు విధులు నిర్వర్తించటం కూడా తప్పిదమేనని, అది తెలిసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణా లోపంగా పరిగణిస్తామని వారిది కూడా తప్పేనని వివరించిన జిల్లా జడ్జ్ అటువంటి వారిపై ప్రాసిక్యూసన్ కు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా అవసరమైతే ఆయా అధికారుల కాల్ డేటా పరిశీలిస్తున్నామన్నారు. అదేవిధంగా చర్యలు తీసుకొనే ముందు సాంకేతికతను వినియోగిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పాటశాలల్లో సిబ్బంది తక్కువగా ఉంటె ఆ ప్రాంత కళాశాలలకు లేఖ వ్రాసి ఆశక్తి గల విద్యార్థులను స్వచ్చశీదంగా చదువు చెప్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాటశాలల్లో అందించే ఆహారం మెనూ సక్రమంగా అమలు చెయ్యాలని, ఆసుపత్రులలో జాప్యం లేకుండా చికిత్స అందించాలని, సూచించారు. ఫండమెంటల్స్ తెలియకుండా అనవసరంగా చిక్కులు కొని తెచ్చుకున్న కొంతమంది అధికారులపై చట్టపరంగా తీసుకున్న చర్యలను రాష్ట్ర, జాతీయ ఉన్నత న్యాయస్థానాలు అందించిన తీర్పులను, సూచనలను ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ ఉటంకించారు. తెలీక చేసిన చిన్న, చిన్న తప్పుల వల్ల కోర్టు ధిక్కరణ క్రింద ఇబ్బందులు ఎదుర్కోవద్దని అధికారులకు సూచించారు.

జిల్లా న్యాయ సేవా ప్రాదికారిక సంస్థ కార్యదర్శి జస్టిస్ శ్రీహరి మాట్లాడుతూ నల్సా కొన్ని పథకాలు ప్రవేశ పెట్టి వాటి అమలు భాద్యతను అప్పగించిన్దన్నారు. వాటిలో పిల్లల రక్షణకు చైల్డ్ ఫ్రెండ్లీ న్యాయ సేవలు, పేదరిక నిర్మూలన పథకాలు, గిరిజన హక్కుల పరిరక్షణ, సీనియర్ సిటిజన్లకు న్యాయ సేవలు, సెక్సువల్ ఎక్స్ప్లోయిటేసన్, అసంఘటిత కార్మికులకు న్యాయ సేవలు, మానసిక అనారోగ్యులకు న్యాయ సేవలు, ఆసిడ్ బాధితులకు న్యాయ సేవలు పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ ప్రాదికారిక సంస్థ కార్యదర్శి ఎం. శ్రీహరి, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎవి రమణ, డిఆర్‌ఓ ఆర్ ఎస్ రాజ్ కుమార్, అదనపు జడ్జ్ జస్టిస్ వెంకటేశ్వర రావు, బార్ అధ్యక్షులు , పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆ ఒక్కటి చాలు...

అనుసంధానం, పరస్పర ఆధారితం అయిన 21వ శతాబ్దపు ప్రపంచం ఉగ్రవాదం నుంచి వాతావరణ మార్పుల వరకు అనేక సవాళ్ళను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ చెప్పారు. చర్చలు జరపడం ఆసియాలోని అతి ప్రాచీన సంప్రదాయమని, ఈ సమస్యలకు పరిష్కారాలు చర్చల ద్వారా లభిస్తాయని తనకు నమ్మకం ఉందని తెలిపారు. లోతుగా పాతుకుపోయిన మతపరమైన మూస పద్ధతులను, ప్రతికూల అభిప్రాయాలను తొలగించేందుకు చర్చలు మాత్రమే మార్గమని స్పష్టం చేశారు. ఈ మూస పద్ధతులు, అభిప్రాయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల మధ్య విభజనను సృష్టిస్తున్నాయన్నారు. దేశాల మధ్య ఘర్షణ బీజాలు నాటుకోవడానికి ఇవే కారణమన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధుడు, భక్త ప్రహ్లాదుడు వంటివారు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించారన్నారు. భారతీయులు ఈ ధర్మాన్ని ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు దీనిని కొనసాగిస్తున్నారని తెలిపారు. పర్యావరణం పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి వ్యక్తి ప్రకృతిని పరిపుష్టం చేయాలన్నారు. ప్రకృతిని దోచుకోకూడదని తెలిపారు.

## నాకు ఓటేసిన అందరికీ కృతజ్ఞతలు

జరిగిందని, అనుకున్న దాని కంటే తాను ఎక్కువే సంతృప్తి పొందానని ఆయన పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన ఎం.వెంకయ్యనా యుడును ఆయన అభినందించారు. కొత్త బాధ్యతల్లో ఆయన చక్కటి ప్రతిభను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నానని అన్నారు . కాగా, గెలుపు-ఓటమిలు ఎలా ఉన్నా సిద్ధాంతాల విషయంలో విపక్షాలు రాజీపడవని, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ రహిత భారత్ బీజేపీ పగటికల

అన్నారు. గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌తో పాటు ఛండీగఢ్, భోపాల్, ముంబై, ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయాల వెలుపల నిరసనలకు దిగారు. గట్కోపర్‌లోని ముంబై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంలోకి పువ్వులు విసిరి వినూత్న తరహాలో తమ నిరసన తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## 13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు

ఎన్నికల్లో 771 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 760 ఓట్లు చెల్లుబాటు కాగా, 11 ఓట్లు చెల్లలేదు. వెంకయ్య ఎన్నికను రాజ్యసభ కార్యదర్శి అధికారికంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, గోపాలకృష్ణ గాంధీ, మురళీధర్ రావు వెంకయ్యకు అభినందనలు తెలియజేశారు. 1942, జూలై 1 న నెల్లూరు జిల్లాలోని చవటపాలెం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో రంగయ్య, రమణమ్మ దంపతులకు వెంకయ్యనాయుడు జన్మించారు. 1978లో తొలిసారిగా ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. 1980 నుంచి శాసనసభలో భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేతగా వ్యవహరించారు. 1983లో మళ్ళీ అదే స్థానం నుంచి రెండో పర్యాయం శాసనసభ్యుడుగా ఎన్నికై 1985 వరకు కొనసాగారు. వెంకయ్యనాయుడు 1996 నుంచి 2000 వరకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. 1999లో వాజ్‌పేయీ మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 1998, 2004, 2010లో రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 2002లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. 2014లో నరేంద్రమోదీ మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టారు. దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధిలో వెంకయ్యనాయుడు కీలక పాత్ర పోషించారు. భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన మూడవ తెలుగు వ్యక్తిగా వెంకయ్యనాయుడు నిలిచారు.

### వెంకయ్య స్వగ్రామంలో సంబరాలు

భారత ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నిక కావడం పట్ల నెల్లూరులోని ఆయన స్వగ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భారీ ఆధిక్యంతో వెంకయ్య గెలుపొందడంతో వెంకటాచలం మండలంలోని చవటపాలెం గ్రామ ప్రజలు టపాసులు కాల్చి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. శ్రీరామపురంలోని ఆలయాల్లో పూజలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. నెల్లూరు భాజపా కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు.

ఈ రోజు ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఓటింగ్ జరగ్గా.. ఫలితం వెలువడడానికి కొన్ని గంటల ముందునుంచే గ్రామస్థులు టీవీలకు అతుక్కుపోయారు. ఫలితం ప్రకటించగానే వారంతా సంబరాల్లో మునిగితేలారు. మొత్తం 771 ఓట్లు పోలవ్వగా.. వాటిలో 11 ఓట్లు చెల్లలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వెంకయ్య 516 ఓట్లు సాధించారు. ప్రత్యర్థి, యూపీఏ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై 272 ఓట్ల మెజార్టీతో గెలుపొంది వెంకయ్య జయభేరి మోగించారు.

## రాష్ట్రంలో తొలి డిజిటల్ అంగన్ వాడీ కేంద్రం ప్రారంభం

శిశువులకు పంపిణీచేసే పౌష్టికాహారాన్ని రుచిచూస్తూ వాటి నాణ్యతను పరిశీలించారు. గర్భిణీలకు, శిశువులకు పంపిణీచేశారు. గర్భిణీలకు పసుపు, కుంకుమలు అందచేస్తూ వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు సతీష్ వేమన, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ సంచాలకులు అప్పలనాయుడు, వుడా కార్యదర్శి శ్రీనివాస్, ఐసిడిఎస్ పిడి చిన్మయీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు మానసిక వైద్యం జైలులోనే జరగాలి

అని కూడా చూడకుండా నడిరోడ్డుపై కాల్చి చంపాలని ప్రేరేపించడాన్ని ఆమె తప్పుపట్టారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మొదటిరోజు నుండి ప్రతిపక్ష నేత అయిన జగన్ చూసి ఓర్వలేక పోతున్నారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల్లో తెలుగుదేశంపార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే చౌకబారి రాజకీయాలు చేస్తున్నారని అనిత ఆరోపించారు. నంద్యాలలో వైకాపా నాయకులు ఈ ఎలక్షన్‌లో ఓడిపోతే గాజులు వేసుకొని, రాజకీయ సన్యాసం చేస్తామనడం మహిళా లోకాన్ని అవమానించడమేనని అన్నారు. విజయానికి గుర్తు మహిళ అని, అలాంటి మహిళలను అపజయానికి గుర్తుగా గాజులు వేసుకుంటామనడం మహిళల పట్ల వైకాపాకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. ఈ వ్యాక్యలపై మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైకాపా అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రాజకీయ నైతిక విలువలు లేవని, పదహారు నెలలు జైలులో వుండి శిక్షణ అనుభవించిన వ్యక్తి బయటకు వచ్చిన తరువాత సైకోగా మారి కేసులు మాఫీ కోసం ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నారని ఆమె ఆరోపించారు. వైకాపా ఎమ్మెల్యేలు జగన్ చేస్తున్న అన్యాయాలను చూడలేకే టీడీపీ చేస్తున్న అభివృద్ధివైపు వచ్చారని ఆమె అన్నారు. నంద్యాల ఓటమి భయంతోనే వైకాపా నాయకులు, కార్యకర్తలు మాపై బురద జల్లుతున్నారని ఎమ్మెల్యే అనిత అన్నారు.

## జగన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



చోడె పట్టాభిరామ్, రెహ్మాన్, శోభహైమవతి, అన్నెపురెడ్డి వాణి, సనపల పాండురంగారవు, పుచ్చా విజయ్‌కుమార్, డబ్యూ భాస్కర్ , విల్లూరి చక్రవర్తి , బాపు ఆనంద్, రామానంద్, అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మి శివప్రసాద్, గ్యంటాడ శంకరరావు, గోడి నరసింహాచారి, బంటుపల్లి సూర్యనారాయణ, బి. రామరెడ్డి, కార్తీక్ (కుట్టా) అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదగంట్యాడ దిబ్బపాలెం పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించిన

## రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రంలో 5వేల పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం మంత్రి పెదగంట్యాడలోని దిబ్బపాలెం నందలి ఎంపీపీ పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను డిజిటలీకరణ చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు సహాయ సహకారా లందించడానికి ముందుకు వచ్చారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ప్రవాసాంధ్రుల ప్రతినిధులు తొయిలి జయరామ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. 5వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటు కొరకు 70శాతం నిధులను ప్రభుత్వం సమకూరుస్తుందని, మిగిలిన 30శాతం నిధులను ప్రవాసాంధ్రులు అందించడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రవాసాంధ్రులు సహాయ సహకారాలందిస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు విద్యా ర్థులను పాఠశాల విద్యాబోధన, వ్యాయామ తరగతుల గురించి, ఏకరూప దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజనం తదితర అంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. అదే పాఠశాలలో 9వతరగతి చదువుచున్న విద్యార్థిని గంగ మాట్లాడుతూ టీచర్లందరూ మాకు మంచి విద్యాబోధన చేస్తున్నారని, రెండు జతల ఏకరూప దుస్తులు ఇచ్చారని, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం పెడుతున్నారని, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇచ్చారని తెలిపారు. తన అన్న ఒక ప్రైవేటు స్కూలులో చదువుచున్నా డని తనను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరానని చెప్పింది. ముఖ్యంగా డిజిటల్ తరగతుల వలన ప్రత్యక్షంగా అనేక అంశాలను స్క్రీన్‌పై చూపించుటవలన అవగతం అవుతాయని, బాగా గుర్తుంటాయని తెలిపింది. అదే విధంగా 5వతరగతి చదువుచున్న రవళి మాట్లాడుతూ డిజిటల్ తరగతుల వలన అన్ని విషయాలు నేర్చుకోవచ్చునని తెలిపింది. ఇక్కడ చదువుతో పాటు వ్యాయామ తరగతులు కూడా నేర్పుతున్నారని తెలిపింది. అనంతరం మంత్రి తరగతి గదులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విద్యా శాఖాధి కారిణి నాగమణిలు ప్రసంగించారు.

# ఏయూ మైదానాలకు మహర్ధశ

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం మైదానాలకు మహర్ధశ పట్టనుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల ఢిల్లీ వేదికగా జరిగిన ఏయూ పూర్వవిద్యార్థులు సమావేశంలో ఈ మేరకు ఆయన హామీ ఇచ్చినట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు వెల్లడించారు. ఏయూలోని ఈసీ హాలులో జరిగిన ఏయూ స్పోర్ట్స్ బోర్డు సమావేశంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ క్రీడా విభాగం అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ సందర్భంగా ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య విజయమోహన్ వార్షిక బడ్జెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు ముందుంచిన పలు ప్రతిపాదనలను వీసీతో పాటు బోర్డు సభ్యులు ఆమోదం తెలియజేశారు. ఈ ఏడాది సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ మెన్, బాడ్మింటన్ ఉమెన్ పోటీలు ఈ ఏడాది ఏయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అనంతరం వీసీ ఆచార్య నాగేశ్వరరావుతో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి పారా ఒలింపిక్స్‌లో జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను ప్రకటించారు.దీంతో పాటు గతంలో క్రీడాకారులకు అందించిన గ్రేస్ మార్కు లను సెమిస్టర్ విధానంలో కూడా అందు బాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది రూ. 1,12,16,382 బడ్జెట్‌కు బోర్డు ఆమోదం తెలిపింది.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి, ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య విజయమోహన్, డాక్టర్ పల్లవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వర్మ, డాక్టర్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నాయకుల్లో వణుకు



అనకాపల్లి : నంధ్యాల్లో జగన్ సభ విజయ వంతం కావడంతో తెదేపా నాయకుల్లో వణుకు మొదలైందని వైకాపా జిల్లా కార్యదర్శి మళ్ల బుల్లిబాబు, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజులు పేర్కొన్నారు. పార్టీ కార్యా లయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ సభ విజయవంతం చేయడంతో తెదేపా వర్గాల్లో ఆందోళన నెలకొందన్నారు. దీంతో ఇష్ట మొచ్చి నట్లు మాట్లాడుతున్నారు. సమా వేశంలో పార్టీ నాయకులు ఎస్. రమణ అప్పా రావు, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్‌లో యువత భాగస్వామ్యం కీలకం



స్వాతంత్ర్య దినోత్స వేడుకల ఏర్పాట్ల పరిశీలన



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న వీసీ నాగేశ్వర రావు

విశాఖపట్నం : స్వచ్ఛభారత్ నిర్వహణలో యువతరం భాగస్వామ్యం ఎంతో కీలకంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం సాయంత్రం ఏయూ జాతీయ సేవా పథకం విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలసి వీసీ వర్సిటీలోని కలుపు మొక్కలను ఏరివేసారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపే మైదానాన్ని పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్, క్రీడా విభాగాధిపతి విజయమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ విశాఖ దక్షిణ 24వవార్డులో 37 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వాసుపల్లి శంకుస్థాపన చేశారు. డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు వచ్చిన అన్నీ వినతులకు వాసుపల్లి గణేష్‌కుమార్ వెంటనే స్పందించి 24వవార్డు అభివృద్ధి పథకంలోకి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో గోడి నర్సింహాచారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.**



# స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సమావేశ మందిరానికి

# ఆంధ్రాబ్యాంక్ విరాళం

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావుకు చెక్కును అందించిన ఆంధ్రాబ్యాంక్ అధికారులు

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సమావేశ మందిరానికి ఆంధ్రాబ్యాంక్ రూ లక్ష విరాళంగా అందించింది. శనివారం సాయంత్రం వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమక్షంలో ఆంధ్రాబ్యాంక్ ఏయూక్యాంపస్ చీఫ్‌మేనేజర్ ఎన్.పాండురంగారావు, ఏజిఎం ఏ.జి.వి బాబుజిలు రూ లక్ష చెక్కును వర్సిటీకి అందజేశారు. భవిష్యత్తులో సైతం వర్సిటీ అభి వృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సంచాలకులు ఆచార్య ఆర్.మురళీకృష్ణ, ఇనార్గానిక్, అనలిటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కె.బసవయ్య, పిఎన్‌సిఓ విభాగాధిపతి డాక్టర్ పి.శ్యామల, ఆర్గానిక్, ఫుడ్స్ విభాగాధిపతి డాక్టర్ వి.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ

అనకాపల్లి : అనకాపల్లి జర్నలిస్ట్ ఫోరమ్(ఎజెఎఫ్) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. సత్యన్నారాయణపురం గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అతిధిగా గ్రామీణ వయోవృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సాయిరామ్ మాట్లా డుతూ మొక్కలు పర్యావరణానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంక్షరించాలని తెలిపారు. కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు పీలా మురళీ, కార్యదర్శి సత్య న్నారాయణ, కన్వీనర్ ఎస్.వి.రామ చంద్రరావు, ఉపాధ్యక్షులు దేముడుబాబు, జగదీష్, జగన్నాధ రావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్స్ జోసఫ్ మహిళా కళాశాలలో

# 'స్వచ్ఛతా పక్షోత్సవాలు'





కంచరపాలెం : 'స్వచ్ఛతా పక్షోత్సవాలు పురస్కరించుకుని స్థానిక సెయింట్ జోసఫ్ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం యూనిట్-2, డా.సిహెచ్.అన్నపూర్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో కంచరపాలెం మెట్ట దగ్గర రామ్మూర్తి పంతులుపేటలో ...

మురికివాడలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి, పరిసరాల పరిశుభ్రతను గురించి, ఇంటింటికి మరుగుదొడ్లు ఉన్నాయా, మలమూత్రాలను బయట విసర్జించరాదు అని, నీటిని కాచుకుని తాగాలని, దోమలు రాకుండా మురికి నీటిని నిల్వ చేయకూడదని, విద్యార్థినులు రామ్మూర్తి పంతులు పేటలో మురికివాడలో ప్రచారం ముమ్మరంగా చేశారు.

ఇందులో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 విద్యార్థినులు సుమారుగా 50మంది వరకు ప్రచారం చేశారు.

దీనిలో విద్యార్థినులు టి.తనూజా, కె.ఉమాదేవి, స్వప్న, విజయబిందు, బ్రాహ్మణి, స్వాతి, రమ్య లీడర్లుగా వుండి 'స్వచ్ఛతా పక్షోత్సవం 5వరోజు కార్యక్రమాన్ని అక్కడి మురికివాడలో నిర్వహించారు.



# జగన్ వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ ర్యాలీ



అచ్యుతాపురం: రాష్ట్ర అభివృద్ధికి కష్టపడుతున్న సిఎమ్ చంద్రబాబుపై జగన్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని టిడిపి జిల్లా రూరల్ అద్యక్షులు, యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేష్‌బాబు ధ్వజమెత్తారు.

జగన్ చంద్రబాబుపై చేసిన వాక్యలకు నిరసనగా పంచకర్ల టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జగన్ నోరు అదుపులో పెట్టు కోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబు తారన్నారు. జగన్ రాజకీయ నాయ కుడిలా కాకుండా రౌడీలా మాట్లాడుతున్నారని హిమర్శించారు. అనంతరం ర్యాలీగా స్థానిక పోలీస్ ష్టేషన్‌కు వెళ్ళి సిఐ విజయ్ నాథ్‌కు మెమోరండం సమర్పించారు. జగన్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాస రాజు, మండల ఉపాధ్యక్షులు రాజాన రమేష్ కుమార్, మునగపాక ఎమ్‌పిపి ఆడారి మంజూ, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ దూళి రంగనాయకులు, టిడిపి నాయకులు దేశంశెట్టి శంకర్, కూనిశెట్టి రమణ, గొర్లె రామజోగి, ఈగల అప్పలనాయుడు, దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు, రాజాన సన్యాసిరావుతో పాటు అదిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌ను అరెస్టు చేయాలి



అనకాపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌పై చర్యలు తీసుకో వాలని తెదేపా రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్, కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ లు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో వారు మాట్లాడారు.

నంధ్యాల బహిరంగసభలో జగన్ మాట్లాడటం సరికాదన్నారు. రాష్ట్రాభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్న చంద్ర బాబుపై దుర్భాలా షడటం సమంజసం కాదన్నారు కాల్పులు చేయాలన్న అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌ను అరెస్టు చేయాలని కోరుతూ అన్ని నియోజకవర్గాల్లో ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో గుత్తా ప్రభాకర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

## సర్పంచ్ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ ముత్యాలనాయుడు

సబ్బవరం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహా రాన్ని అందించాలని సర్పంచ్ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు పేర్కొన్నారు. అంతకాపల్లి గ్రామంలో శనివారం పంచాయితీ సమకూర్చిన గ్యాస్‌స్టవ్, కుక్కర్, వంట సామానులు, సర్పంచ్ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు.



అంగన్‌వాడీ సెంటర్లకు గ్యాస్‌స్టవ్, కుక్కర్లు పంపిణీ చేసిన సర్పంచ్ గోవింద

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతకాపల్లి పంచాయితీలోని 5 అంగన్‌వాడీ సెంటర్లకు గ్యాస్‌స్టవ్, కుక్కర్, వంట సామానుల పంపిణీ చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, గర్భిణీలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందిం చాలన్నారు. ఎఎన్ఎంలు, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు సకాలంలో వ్యాక్సిన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మరియు ఉప సర్పంచ్ ఎం.మహాలక్ష్మి నాయుడు, సెక్రటరీ పైడిరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### స్థిరాస్తికి భరోసా

స్థిరాస్తి రంగ నియంత్రణకు, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కొత్త నిబంధనలు స్థిరాస్తి కొనుగోలుదారులకు మోసాలు జరుగకుండా భరోసా కల్పిస్తున్నాయి. ఈ రంగంలో మోసాలను అరికట్టడానికి నిబంధనలను కట్టుదిట్టం చేస్తూనే, వ్యాపారాభివృద్ధికి దోహదపడటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే స్థిరాస్తి నియంత్రణ చట్టాన్ని (రెరా) తెచ్చిన కేంద్రం వీటిని రాష్ట్రాలు అమలు చేయడానికి మూడు నెలల వ్యవధి ఇచ్చింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం స్పష్టంగా లేకపోవడంతోపాటు ఇతర్రతా విమర్శలు ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు మాత్రం స్పష్టంగా మోసాలకు తావివ్వకుండా ఉన్నాయి. కేంద్ర చట్టంలో కనీస మార్పులు మాత్రమే చేసి వీలైనంత వరకు యథాతథంగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం సఫలమైంది. కొత్త నిబంధనల వల్ల స్థిరాస్తి వ్యాపారంలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొంటుంది. స్థిరాస్తి రంగమంటేనే అనేక చిక్కులతో కూడుకున్నదనీ, మోసాలు ఉంటాయని కొనుగోలు దారులు భయపడుతూ ఉంటారు. ఇంతకాలం ఇంటి స్థలం లేదా ఇల్లు కొనుగోలుదారులు మోసపోతే వెంటనే వారిని ఆదుకునే దిక్కులేదు. జీవితకాలమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతో ఎక్కడైనా ఇంటి స్థలం కొని, ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా గడుపాలని వృద్ధులు కోరుకుంటారు. తీరా స్థలం కొన్న తరువాత మరొకరు వచ్చి తమదని అనవచ్చు. లేదా అధికారులు వచ్చి అది పార్క్ స్థలమని లేదా మరొకటని అభ్యంతరం చెప్పవచ్చు. ఇట్లా వ్యాపారుల చేతిలో మోసపోయిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. కష్టార్జితం కోల్పోయిన బాధ జీవితాంతం మనసును తొలుస్తూ ఉంటే, వృద్ధాప్యంలో నీడలేని బతుకవుతుంది. ఇటువంటి మోసాలు జరుగకుండా తాజా నిబంధనలను రూపొందించారు.

ఇంతకాలం స్థిరాస్తి వ్యాపారులు మోసం చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. అయితే కొనుగోలుదారులు న్యాయం పొందడం దీర్ఘకాల ప్రయాస. ఇప్పుడు మోసాలను ముందుగానే అరికట్టే విధంగా కొత్త నిబంధనలున్నాయి. ఇప్పుడు స్థిరాస్తి వ్యాపారి ముందుగా తమ ప్రాజెక్టును నమోదు చేయించుకొని అన్ని అనుమతులు పొందేవరకు ఒక్క అమ్మకం కూడా జరుపడానికి వీలులేదు. కనీ సం ప్రకటనలు చేయడానికి కూడా వీలులేదు. స్థిరాస్తి వ్యాపార సంస్థ తమ వివరాలన్నిటినీ రెరా వెబ్‌సైట్‌లో పొందుపరుచవలసి ఉంటుంది. ప్లాటు, ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుక్కోవాలనుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ చూసి వివరాలన్నీ తెలుసుకోవచ్చు. నిర్మాణ ప్రాజెక్టు చేపడుతున్న స్థిరాస్తి సంస్థ జాతకం అంతా వెబ్‌సైట్‌లో ఉంటుంది. నిర్మాణ ప్రాజెక్టు ప్రణాళిక, అనుమతులు, భూమి రికార్డు లు, ప్రాజెక్టు ప్రమోటరు ఫోటోలతో సహా వివరాలన్నీ అందులో ఉంటాయి. నిర్మాణ సంస్థ మూడేండ్ల బ్యాలెన్స్‌షీట్లు, వార్షిక నివేదికలు కూడా ఉంటా యి. దీనివల్ల ఆయా సంస్థలను నమ్మవచ్చా లేదా అనేది కొనుక్కునేవ్యక్తి నిర్ధారించుకుంటాడు. అనుమతి లేకుండా ప్రకటనలు ఇచ్చినా, అమ్మినా నిర్మాణ ప్రాజెక్టులో పది శాతం అపరా ధ రుసుము చెల్లించవలసి ఉంటుంది. అదే నేరం మళ్ళా చేస్తే మూడేండ్లు ఖైదు అనుభవించవలసి వస్తుంది. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు (లేదా కన్సల్టెన్సీ సంస్థలు) కూడా రిజిస్టరు చేయించుకోవలసి ఉంటుంది. మోసాలకు పాల్పడితే రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. దీనివల్ల దళారులు తాము అమ్ముతున్న ప్లాట్లు, ఇండ్లు అనుమతులు గలవేనా అనేది నిర్ధారించుకుంటారు. దళారుల మాటలు నమ్మి కొనుక్కునే వారు మోసపోవడం ఉండదు. అక్రమవ్యాపారులు అనుమతులు లేని ప్రాజెక్టులు అంటగడుతూ లాభాలు దండుకుంటూ ఉంటే, నిజాయితీగా వ్యాపారం చేసేవారికి నష్టం వాటిల్లేది. ఇప్పుడు వృత్తిపరమైన విలువలతో ఉత్తమ పద్ధతిలో వ్యాపారం చేసుకునే వారికి అదనంగా వచ్చే ఇబ్బంది ఏమీ లేదు. అక్రమ వ్యాపారులు రంగం నుంచి నిష్క్రమించడం వల్ల వీరి వ్యాపారం పెరుగుతుందే తప్ప తగ్గదు. ఇంతకాలం స్థిరాస్తి రంగంలో మోసాలు ఉంటాయని దూరంగా ఉన్న కొనుగోలుదార్లు ఇప్పుడు ధైర్యంగా ముందుకు వస్తారు. నిర్మాణ ప్రాజెక్టులను తనిఖీ చేసుకొని ధైర్యంగా కొనుక్కోవచ్చు. ఇతర రంగాలలో మదుపు చేసిన వారు, ఇప్పుడు ఈ వైపు దృష్టి సారిస్తారు. దీనివల్ల క్రమంగా రియల్ ఎస్టేట్ రంగం మరింత బలపడుతుంది. స్థిరాస్తి వ్యాపార రంగం పద్ధతి ప్రకారం జరుగడం అన్ని పక్షాలకూ శ్రేయోదాయకం.

## ఐటీ ఉద్యోగులకు డెల్ సీఐఓ వార్నింగ్

లేఆఫ్స్ బెడదతో సతమతమవుతున్న ఐటీ ఉద్యోగులను డెల్ సీఐఓ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెట్ బన్సీ అయ్యర్ హెచ్చరించారు. ప్రస్తుతం నడుస్తున్న టెక్నాలజీలను ఎప్పడికప్పుడూ తెలుసుకుంటూ ఉండాలని, మీకు మీరుగా రీస్కిల్ అవుతూ ఉండాలని చెప్పారు. లేనిపక్షంలో ఐటీ ఉద్యోగాన్ని వీడి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలంటూ హెచ్చరించారు. తమ ఐటీ ఉద్యోగులందరూ లేఆఫ్స్ బెడద ప్రమాదం బారిని పడకుండా.. రెవెన్యూలను ఆర్జించడానికి ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దబడారని భరోసా వ్యక్తంచేశారు. రాబోతున్న స్కిల్స్‌ను నేర్చుకోవాల్సిన బాధ్యత ఉద్యోగుల్లోనే ఉందని, అది ఆర్గనైజేషన్‌కు సంబంధించింది కాదంటూ అయ్యర్ పేర్కొన్నారు. ఏ ఆర్గనైజేషన్ కూడా రీస్కిలింగ్ అందించదని, ఎందుకంటే ఉద్యోగులకు ఏం శిక్షణ ఇవ్వాలో వారికే తెలియదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఐటీ ఉద్యోగులు తమ భవిష్యత్తును అంచనావేసుకుని, దానికి అనుగుణంగా ఎప్పడికప్పుడూ తమ స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. కొత్త టెక్నాలజీలను టెకీలు వాడుతూ, వాటిని తెలుసుకుని ఉండాలని తెలిపారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీలు ఐటీ కంపెనీల స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఆటోమేషన్ పెరిగిపోవడం, క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారానే కంపెనీలు రెవెన్యూలను ఆర్జిస్తున్నాయి. సంప్రదాయ ఐటీ కంపెనీల్లో ఉన్న సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, మైంటెనెన్స్‌లలో తక్కువ వ్యాపారం కొనసాగుతోంది. దీంతో కొత్త టెక్నాలజీలకు కచ్చితంగా రీస్కిలింగ్ అవసరం పడుతుందని, ఒకవేళ రీస్కిల్ చేసుకోలేని ఉద్యోగులు కచ్చితంగా ఉద్వాసనకు గురవుతారని డెల్ సీఐఓ అయ్యర్ హెచ్చరించారు.

## సుప్రీం ముంగిట తొలి లవ్ జిహాది కేసు

న్యూఢిల్లీ : దేశంలో తొలి లవ్ జిహాది కేసు సర్వోన్నత న్యాయస్థానం చెంతకు చేరింది. కేరళకు చెందిన ఓ హిందూ మహిళ ఇస్లాంను స్వీకరించి ముస్లింను వివాహం చేసుకోవడం వివాదాస్పదమైంది. దీన్ని లవ్ జిహాదిగా పరిగణించి వీరి వివాహాన్ని కేరళ హైకోర్టు రద్దు చేసింది. కేరళ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహిళ భర్త సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 24 ఏళ్ల తన భార్యకు ఏ మతాన్ని స్వీకరించాలి, ఎవరిని వివాహం చేసుకోవాలని నిర్ణయం తీసుకునే హక్కు ఉందని భర్త కోర్టుకు వివరించారు.

లవ్ జిహాది కుట్రలో భాగంగా ఇది జరిగిందని పేర్కొంటూ వివాహాన్ని రద్దు చేస్తూ కేరళ హైకోర్టు ఉత్తర్వులను పిటిషనర్ తరపు న్యాయవాదులు కపిల్ సిబల్, ఇందిరా జైసింగ్ తప్పుపట్టారు. వీరి వివాహాన్ని రద్దు చేయడంతో పాటు సదరు మహిళను తన భర్తతో కలిసేందుకు అనుమతించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

బాధిత మహిళ భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె మనోభావాలు తెలుసుకునేందుకు కోర్టుకు పిలిపించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహార్, జస్టిస్ డీవై చంద్రచూడ్ లకు విజ్ఞప్తి చేశారు. బాధిత మహిళ ఇంటిని పోలీసులు చుట్టుముట్టి ఆమెను ఎవరూ కలిసేందుకు అనుమతించడం లేదని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు.24 గంటల్లోగా ఆమెను కోర్టుఎదుట హాజరు పరిచేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## చైనా కంపెనీకి అమెరికా షాక్

వాషింగ్టన్: చైనా కంపెనీకి అమెరికా సైన్యం షాకిచ్చింది. సైబర్ ముప్పు పొంచి ఉందనే కారణంగా చైనాకు చెందిన డీజేఐ సంస్థ డ్రోన్లను వాడకూడదని అమెరికా సైన్యం నిర్ణయించింది. చైనా సంస్థ ఎస్‌జడ్ డీజేఐ టెక్నాలజీ కంపెనీకి చెందిన ఈ డ్రోన్ల వాడకాన్ని నిలిపివేయాలంటూ ఆ దేశ సైన్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఆగస్టు 2న రాసిన లేఖలో ఆ డ్రోన్ల వినియోగాన్ని నిలిపివేయండి. డీజేఐ అప్లికేషన్లను అన్‌ఇన్‌స్టాల్ చేసుకోండి. బ్యాటరీ, స్టోరేజ్ మీడియా తదితర విభాగాలను తొలగించండి. తమ ఆదేశానుసారం సురక్షితమైన పరికరాలను అమర్చుకోండి పేర్కొంది. ఇప్పటికే అమెరికా అధికమొత్తంలో ఈ కంపెనీకి చెందిన పరికరాలను వాడుతున్నట్టు సదరు లేఖ పేర్కొంటోంది.

అమెరికా సైన్యం తీసుకున్న ఈ నిర్ణయంపై డీజేఐ సంస్థ స్పందించింది. డీజేఐ డ్రోన్లపై నిబంధనలు విధించే ముందు తమను కనీసం సంప్రదించకపోవడం బాధించిందని పేర్కొంది. అంతేకాకుండా అకస్మాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందంది.

సైబర్ ముప్పు పొంచి ఉందనే ఆరోపణలపై అమెరికా ఆర్మీని వివరణ కోరనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డీజేఐకు సంబంధించిన ఈ డ్రోన్ యంత్ర పరికరాలతో సైబర్ ముప్పు పొంచి ఉందని ఆర్మీ రీసెర్చి లేబొరేటరీ, నేవీ ఇచ్చిన సమాచారం మేరకు అమెరికా సైన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## గిన్నీస్ రికార్డు కోసం కారులా..



వరంగల్: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకొనేందుకు వరంగల్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ వినూత్న కార్యక్రమం చేపట్టింది. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 3300 మంది విద్యార్థులు ఒకేచోట చేరి కారు ఆకారాన్ని ప్రదర్శించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా వరంగల్‌లో నిర్వహించిన లార్జెస్ట్ కార్ హ్యూమన్ ఇమేజ్ కార్యక్రమం ఇదేనని నిర్వాహకులు తెలిపారు.

హన్మకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ పాఠశాల మైదానంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కారు ఆకారంలో ప్రదర్శన ఇచ్చి సరికొత్త రికార్డు సృష్టించారు.

గిన్నిస్ బుక్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ ప్రదర్శన సరికొత్త రికార్డు సృష్టించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.

గతంలో చెన్నైకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ 1660 మంది విద్యార్థులతో ఇలాంటి ప్రదర్శనే నిర్వహించగా.. సఫల్ భారత్ స్వచ్ఛంద సంస్థ 3300 మంది విద్యార్థులతో కారు ఇమేజ్ రూపంలో ప్రదర్శన ఇచ్చి సరికొత్త రికార్డును నెలకొల్పినట్టు తెలిపారు.

## సమయం (కవి సమయం)

### 'చింతల అగ్రహారం'

వెళ్లు - వెళ్లు - వెళ్లు  
చూడు - చూడు - చూడు  
చింతల అగ్రహారం చింతలు చూడు  
నాకేమీ అన్నోడు... ఎవడున్నాడా!  
ఈ లోకంలో... చికూ... చింతేగదా!  
అలాంటి శోక సృష్టిని సృష్టించే దేవుడేవరో!  
వారికి శతకోటి దండాలు నేను  
పిల్లలు లేక లేక నిరవంశపు శోకం ఒకరైతే;  
పిల్లలు ఎక్కువై పెంచలేని దారిద్రవస్థ శోకం  
ఇంక్కొక్కరు  
విద్య వున్నా!... నిరుద్యోగ శోకం ఒకరైతే;  
ఉద్యోగమున్నా! జీతాలు చాలవన్న శోకం  
ఇంక్కొక్కరు... ॥వెళ్లు॥వెళ్లు॥  
గూడు లేక శోకం ఒకరైతే;  
గూడు ఉన్నా!... మెసలడానికి నా వాళ్లంటూ లేరన్న శోకం  
ఇంక్కొక్కరు  
కొడుకులు లేరన్న శోకం ఒకరైతే  
కొడుకులున్నా!.. రోడ్డుపాలైనాం అన్నోళ్ల శోకం  
ఇంక్కొక్కరు  
ఆడ పిల్లలకు పెళ్లిలు చెయ్యి లేక శోం ఒకరైతే;  
పెళ్లిలు చేసినా!... తిరిగి కన్నవారికి బారం అయ్యారన్న శోకం  
ఇంక్కొక్కరు... ॥వెళ్లు..వెళ్లు॥  
భార్య ఉన్నా! .. సంసారానికి పనికి రాదని  
అనర్థాలకు - అపోహలకు దారి తీసే శోకం ఒకరైతే;  
భర్త ఉన్నా!.. సంసారానికి పనికి రాడని  
అనర్థాలకు - అపోహలకు దారితీసే శోకం  
ఇంక్కొక్కరు  
కరువు కాటకాలకు బ్రతుకే భారమైన శోకం ఒకరైతే;  
జబ్బులు - రోగాలు- ఎక్సిడేట్స్- క్షతగాత్రులైన శోకం  
ఇంక్కొక్కరు... ॥వెళ్లు-వెళ్లు॥

...కవితా రచన  
యల్.సిద్ధు  
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : చతుర్ధశి రా.9.50; ఉత్తరాషాడ రా.2.15; ఉ.వ.8.50ల 10.35 | ఆదివారం 06-08-2017

**మేషం** : సాంఘిక, బంధుమిత్రాదులయందు అన్యోన్యత తగ్గును. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. **వృషభం** : మిత్ర సహాయములతో మీ పనుల్లో పురోభివృద్ధి పొందుతారు. **మిథునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. **కర్కాటకం** : నూతన వ్యాపారులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయదారులు పంటల్లో లాభాలు గడిస్తారు. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మీ ఉన్నతిని చాటుకునే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. బంధు మిత్రు లతో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : తల, కాళ్లు, చేతులు, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవు తాయి. వివాహ విషయంలో ఆలస్యం అవుతుంది. వాహనయోగం పొందుతారు. పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. ఆస్తి వ్యవహారాలలో సోదరీ సోదరుల నుంచి చికాకులు తప్పవు. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. **కన్య** : చిన్నారుల విషయంలో పెద్దలుగా మీ బాధ్యతలను నిర్వర్తి స్తారు. పూర్వ మిత్రుల కలయిక మీకు ఎంతో సంతృప్తినిస్తుంది. స్పెక్యులేషన్ కలసిరాగలదు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో రాణిస్తారు. **తుల** : బ్యాంకులు ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవు తాయి. విద్యాసంస్థలలో వసతి లభిస్తుంది. ప్రియతము లను కలుసుకుంటారు. **వృశ్చికం** : గృహోపకరణాలు, వాహనం, విలువైన వస్తువులు అమర్చుకుంటారు **ధనుస్సు** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి.మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచండి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి కాగలవు. **మకరం** : సమయానికి కావలసిన వస్తువు కనిపించకపోవచ్చు. మీ ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవటం మంచిది. చెల్లింపులు,మెలకువ వహించండి. నిర్మాణ పనులు, మరమ్మతులలో ఏకాగ్రత వహించండి. అనుకున్న పనులు ఒక పట్టాన పూర్తి కావు. **కుంభం** :చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెలకువ అవసరం. **మీనం** :ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభా వం అధికంగా ఉంటుంది.

## తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి



ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహావిష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటున్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగి పోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మ స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్టించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్టితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉప నిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికోలను,

### సంకీర్తన

సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమెపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నా నని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్టించినట్లు చెబుతారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఇద్దరు గంజాయి నిందితులపై పిడి యాక్ట్

### కొత్తకోట సిఐ కోటేశ్వరరావు

రావికమతం : మండలంలోని కొత్తకోట సర్కిల్ పరిధిలో ఇద్దరు గంజాయి నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేశామని సిఐ కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోలుగుంట మండలం శరభవరం గ్రామానికి చెందిన దోసపర్తి రాజుతో పాటు రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన సోమిరెడ్డి చల్లంనాయుడిపై కలెక్టర్ నుంచి ఆదేశాలు మేరకు పిడి యాక్టు నమోదు చేశామన్నారు. వారు పలుమార్లు గంజాయి రవాణాలో పట్టుబడటమే కాకుండా ఇతర కేసుల్లోనూ నిందితులుగా ఉన్నారని చెప్పారు. మరికొంత మంది గంజాయి రవాణాదారులపై కూడా పిడి యాక్ట్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. గంజాయి రవాణా చేస్తే వారి సామాచారం, గంజాయి రవాణాలో ఎక్కువ మొత్తం సంపాదించిన వారి సమాచారం తమకు తెలియజేయాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఫిర్యాదులను 9440769080, 8332970780, 9490619495, 9440904214 సెల్ నంబర్లకు తెలియజేయాలన్నారు.

### చింతలపూడి చోద్యం రోడ్డుకు

## రూ.20లక్షలు మంజూరు

కొయ్యూరు : చింతలపూడి చోద్యం రహదారి మరమ్మత్తులకు రూ.20లక్షలు మంజూరయ్యాయి. ఆరు సంవత్సరాల కిందట చింతలపూడి నుంచి గింజర్తి, బర్రంపేట, కంఠారం, బాలారం, కన్నంపేట మీదుగా చోద్యం వరకు 23 కిలో మీటర్ల రోడ్డు నిర్మించారు. గింజర్తి దాటిన తర్వాత ఎత్తయిన కొండ ప్రాంతంలో రోడ్డు పూర్తిగా పాడైపోయింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో సుమారు 300 మీటర్ల పొడవైన సిసి రోడ్డును వేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నిర్ణయించారు. నిధులు విడుదల కావడంతో ముందుగా ప్రతిపాదించిన విధంగా పనులను చేపట్టనున్నారు. దీనిపై పిఆర్‌జెఈ బసవేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు మరమ్మత్తులకు రూ.20లక్షలు విడుదలైనట్లు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రాజెక్టు ఏఈ పర్యవేక్షిస్తారని తెలిపారు.

### విద్యుత్ సమస్యలపై

## కాల్‌సెంటర్‌కు ఫిర్యాదు చేయండి

### ఏపిఈపిడిసిఎల్ ఏఈ రామారావు

రావికమతం : మండలంలో విద్యుత్ సమస్యలపై నేరుగా వినియోగదారులు కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలని ఏపిఈపిడిసిఎల్ ఏఈ రామారావు తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం గానీ, లోఓల్టేజి సమస్య గానీ, ఇతర ఏ సమస్యలైనా నేరుగా కాల్ సెంటర్ 1912కి తెలియజేయవచ్చునన్నారు. 9491049792 ఏఈ రావికమతం, 9491049792 ఏడిఈ వడ్డాది, 9491049790 నర్సీపట్నం డివిజ్ డిఈలకు వినియోగదారులు తెలియజేయాలన్నారు.

సిబ్బంది పనితీరులో కూడా ఏ సమస్యలు ఎదు రైనప్పటికీ పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సమా చారం అందించవచ్చునని ఏఈ రామారావు తెలిపారు.

## పందుల తరలింపునకు ప్రత్యేక డ్రైవ్

యలమంచిలి రూరల్ : పట్టణం నుంచి శివారు ప్రాంతాలకు పందుల తరలింపునకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేప్టారు. పందుల పెంపకందారులకు మున్సిపల్ కమిషనర్ ఈ నెల 5వ తేదీ వరకు గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు శనివారం అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేశారు. పందుల పెంపకందారులను ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు పందులను రోడ్ల మీదకు వదులుతున్నారు. ఇప్పుడు ఈ ప్రత్యేక డ్రైవ్ వల్ల పందుల నివారణ జరుగుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

తాడికొండ : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను సాధించుట వలన మంచి భవిష్యత్తుతో ముందుకు సాగుతారని ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తాడికొండ గిల్ట్ కార్యదర్శి జొన్నల సుబ్బారెడ్డి అన్నారు.ఆయన మండల కేంవద్రమైన తాడికొండలోని వెస్ట్ ప్రాథమిక పాఠశాలలో శనివారం శ్రీమతి మల్లెల రత్తమ్మ బాలానంద కేంద్రం వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో బాలానంద కార్యదర్శి యన్‌వి సుబ్బారావు, సభ్యులు చింతలభాస్కరరావు,హెచ్ యమ్.విజయలక్ష్మి,ఉపాధ్యాయులు యమ్ సుకన్య,కె అపర్ణ,కె కళ్యాణి గార్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బాలానందం వారి ఆర్థిక సహాయంతో బహుమతి ప్రధానం జరిగింది.

ఈ సందర్భంగా గిల్ట్ కార్యదర్శి యన్‌వి సుబ్బారావు మంచినీటి ట్యాంకును స్కూలుకు ప్రధానం చేశారు.

## స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



71వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకలు జరగనున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విజయవాడ : మధురానగర్ రత్నాగార్డెన్స్‌లో ఈ నెల 15న ఎస్పీ శ్రీనివాస్ యాదవ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 10వ వార్షిక శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తు న్నామని 45వ డివిజన్ కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎస్పీ శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. మధురానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. ముందుగా కార్పొరేటర్ ఆత్కూరి రవి కుమార్ మాట్లాడుతూ పదేళ్లుగా కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## మొక్కలు పెంచితేనే మానవ మనుగడ

### ఎంపీపీ సుకల రమణమ్మ



నర్సీపట్నం : మొక్కలు పెంచితేనే మానవ మనుగడ సాధ్యమని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. శనివారం మండలంలోని ధర్మసాగరం మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం డిఎఫ్ఒ డాక్టర్ జి.శేఖర్‌బాబు ఆదేశాల మేరకు కోటవురట్ల ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి కోటేశ్వరరావు, ఎఫ్‌బిఒ రామాంజులు, కె.వెంకటాపురం ఎఫ్‌బిఒ మహేశగిరి, కోడూరు ఏబిఒ విశ్వనాధం, జ్యోతి, విశ్వేశ్వరరావు, హెచ్‌ఎం రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.అప్పలనాయుడు, గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా




ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం : అఖిలభారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో హాస్టల్స్ సమస్యలపై నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సాయి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమౌతున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేసాత్మన్నారు. బాగ్ కన్వీనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్‌కు శాశ్వత పక్కా భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలను ధరలను అనుగుణంగా పెంచాలన్నారు. సన్న బియ్యం సరఫరా చేయాలన్నారు.

వారానికి రెండు పర్యాయాలు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. బాలికల హాస్టళ్లలో బాలికలకు శానిటేషన్ కిట్ అందించాలన్నారు.

హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనం తరం ఆర్డీవో కె.సూర్యారావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అడిగర్ల సతీష్, విభాగ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టివిఎన్.రాజు, గిరిజన కోకన్వీనర్ నవీన్, సాయి, వెంకటేష్‌రెడ్డి, ప్రకాశ్‌రాజ్, తలుపులయ్య, ఉదయ్, హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం





అచ్యుతాపురం: గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని యలమంచిలి ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్ బాబు అన్నారు. శనివారం మండలంలోని ఎదురువాడ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన సంఖు స్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర అభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ విమర్శలు చేయడం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, ఎమ్‌పిడిఒ పి.బలరాముడు, తాహశీల్దార్ బి.రవి కుమార్, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ దూళి రంగనాయకులు, గొర్లె లోవకుమారి రామజోగి, శీరా శ్రీనువాసరావు తదితరులు ఉన్నారు.

## ఆశేష జనం నడుమ శ్రీలత అంత్యక్రియలు

### -అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు



గాజువాక: విశాఖ ఉక్కు ఏ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి డి. ఆదినారాయణ సతీమణి శ్రీలత అంత్యక్రియలు శనివారం స్టీల్ ప్లాంట్ శ్మాసాన వాటికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉక్కు కార్మిక వర్గం, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు. ఉక్కు నగరం సెక్టార్9 ఆదినారాయణ స్వగృహం నుంచి స్టీల్ ప్లాంట్ స్మశాన వాటిక వరకు ఉక్కు కార్మిక సంఘాల నేతలు, కార్మికులు, వివిద పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీ లత అంత్యక్రియలలో ర్యాలీగా తరలి వెళ్ళి నివాళులు అర్పించారు.

విశాఖ ఉక్కు సి.యం.డి. మధుసూదన్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , గాజువాక మాజీ శాసన సభ్యులు చింతల పూడి వెంకటరామయ్య సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి ఏ.జె.స్టాలిన్, రాష్ట్ర సమితి భ్యులు జె.వి. ప్రభాకర్, వైకాపా గాజువాక కన్వినర్ తిప్పలనాగిరెడ్డి, సి.ఐ. టి.యు. నాయకులు ఎన్.రామారావు, రాష్ట్ర టి.యన్.టి.యు.సి ఉపాధ్య క్షులు విల్లా రామోహన్‌కుమార్, వైజాగ్ ప్రోఫైల్స్ అధినేత కృష్ణారావు, ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంధం వెంకటరావు, మంత్రి రాజశేఖర్, ఏ.ఐ.టి.యు.సి జాతీయ సమితి సభ్యులు బి. వెంకటరావు, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య విశాఖ నగర గౌరవ అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి తదితరులు శ్రీలత అంత్యక్రియలకు హాజరై సంతాపాన్ని ప్రకటించారు.

## వనం మనం కార్యక్రమంలో పోలీస్ అధికారులు



సింహాచలం : సింహాద్రిపై ఉన్న రిపీటర్ టవర్ వద్ద గోపాలపట్నం సిఐ వైకుంఠరావు, కమ్యూనికేషన్ సిఐ శ్యాంసుందర్ లు వనం మనం కార్యక్రమంలో మొక్కలను నాటారు. అనంతరం గోపాలపట్టణం లా అండ్ ఆర్డర్ సిఐ మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోని నిర్వహిస్తున్నాం అన్నారు. అవగాహన కోసం సెమినార్లు, ర్యాలీలు నిర్వహించి పంచాయతీ వంటి ఇతర శాఖలు కూడా సమన్వయంతో పని పనిచేస్తే లోకమంతా పచ్చగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఏవిఎన్ కాలేజి ఎదురుగా గల ప్రేమ సమాజం అనుబంధ సేవా సంస్థ లెప్రసీ సేవా కేంద్రం 63వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఫార్మర్ ప్రొఫెసర్ డెర్మిటాలజీ, ఆంధ్ర మెడికల్ కళాశాల డా.టి.నారాయణరావు సంస్థ ఈ వార్షికోత్సవానికి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం ఉపాధ్యక్షులు బుద్ధ శివాజి, డా.పి.విశ్వేశ్వరరావు, మట్టపల్లి హనుమంతరావు, కంచర్ల రామబ్రహ్మం, డా.రమేష్, సంస్థ పిఆర్ఓ ఎం.వి.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు, లెప్రసీ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల కోసం కొత్త కార్యక్రమం

యానాం : గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థులు ఐదు రోజులపాటు పట్టణ కార్పొరేటు పాఠశాలల్లో విద్యా విధానం తీరు ఏ విధంగా ఉన్నదన్న విషయాన్ని గమనించి కొత్త విషయాలు నేర్చుకొనేందుకు అవకాశం కల్పించే ఓ కొత్త కార్యక్రమాన్ని సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారి కాలే శాయినాథ్ సర్వశిక్షాభియాన్ కో ఆర్డినేటర్ కమిడి ప్రభాకర్ తెలిపారు. గిరియంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు నారాయణ ఇ టెక్నోస్కూల్‌లో వివిధ అంశాలపై శిక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పుదుచ్చేరి సర్వ శిక్షాభియన్ ప్రాజెక్ట్ అధికారి మహేంద్రపాల్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారన్నారు. పుదుచ్చేరి లో పాఠశాలల పనితీరుపై లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి తనిఖీలు ప్రారంభించిన నేపథ్యంలో యానాంలో పాఠశాల నిర్వహణ విద్యార్థుల శిక్షణాస్థాయి తదితరు వివిధ అంశాలపై విద్యా శాఖ డైరెక్టర్ ఎల్ కుమార్ సమీక్ష నిర్వహించారన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారు నిర్వహించవలసిన బాధ్యతలను తెలియజేసినట్లు తెలిపారు. ఆగస్టు 15న నిర్వహించవలసిన సాంస్కృతిక కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి హాజరైన విద్యార్థుల వివరాలను తెలియజేసేలా ఆదేశాలు జారీచేశారన్నారు.

# ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన శ్రీ స్వామి వివేకానంద విద్యార్థిని



కాకినాడ : కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌లకు జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద జూనియర్ కాలేజ్‌లో ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన తమ్మన భవానీ లక్ష్మీ దీప్తి ఎంపికయ్యిందని విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ తెలిపారు. ఇంటర్ బైపీలో గ్రూపులో 985 మార్కులు సాధించినందుకు గాను ఈ ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యిందన్నారు. ఎంపికైన విద్యార్థినికి ఏటా 80 వేలు చొప్పున ఐదు సంవత్సరాలు పాటు ఈ స్కాలర్ షిప్ అందుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తమ్మన భవానీ లక్ష్మీ దీప్తిని డాక్టర్ రఘురామ్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించి ఇన్‌స్పైర్‌కు ఎంపికయ్యేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బందికి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

# టిడీపీ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయింది

## వైఎస్సార్ సీపీ విమర్శ

విశాఖపట్నం : రాష్ట్రంలో అనైతిక, అవినీతి, అరాచక పాలన టీడీపీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అమాయక ప్రజల మరణాలకు చంద్రబాబే కారణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. శనివారం ఉదయం జగదాంబ జంక్షన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడీపీ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. నంధ్యాల ఎన్నికల ప్రచార సభలో జగన్ సిఎం చంద్రబాబునాయుడును విమర్శిస్తే టీడీపీ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇచ్చి చట్టానికి వ్యతిరేకంగా పనిచేసాడన్నారు. రైతులకు రుణమాఫీ అందక, కరవు పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశాఖ అర్బన్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జగన్‌కు శవయాత్ర సిగ్గుచేటన్నారు. హత్యారాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు కొయ్య ప్రసాదరెడ్డి, కోలా గురువులు, జాన్‌వెస్లీ, పక్కిదివాకర్, రొంగలి జగన్నాధం, ఉషాకిరణ్, బర్కత్‌ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీదేవి అలంకరణలో వనదుర్గమ్మవారు



అన్నవరం : ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై వనదేవతగా పూజలు అందుకొంటున్న శ్రీ వనదుర్గమ్మ వారు శనివారము శ్రీ గాయత్రీదేవిగా దర్శనము ఇచ్చారు. శ్రీ గాయత్రీదేవి అమ్మవారికి రుత్విక్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఆలయ ఈవో ఈరంకి.జగన్నాధరావు,ఆలయ అధికారులు దర్శించారు. అలాగే భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ని దర్శించుకొన్నారు.అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# "ఈదల" కుటుంబాన్ని

## పరామర్శించిన వైయస్సార్‌సిపి నాయకులు

ఆలమూరు : ఆలమూరు గ్రామానికి చెందిన రాష్ట్ర వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు ఈదల శ్రీనివాస్ కుటుంబాన్ని శనివారం పలువురు వైయస్సార్‌సిపి నాయకులు పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి ఈదల రామలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. వైయస్సార్‌సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, గ్రామ వైయస్సార్‌సిపి అధ్యక్షులు మేకా పురుషోత్తం (అబ్బు) తదితర నాయకులు రామలక్ష్మి మృతిపట్ల భర్త సత్యనారాయణను కుమారుడు శ్రీనివాస్‌ను పరామర్శించి, తమ తీవ్రసంతాపాన్ని తెలియజేసారు.



# ఉత్తమ వ్యాపారులుగా ఎదగాలి

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో ఉత్తమ వ్యాపారులుగా యువత ఎదగడానికి కృషి చేయాలని యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యదర్శి ఇలప్రోలు విష్ణువర్ధనరావు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల్లో రూపా పథకం కింద మహిళలు వ్యాపారులుగా ఎలా రాణించాలన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరాజ్ డానియల్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరు అయిన విష్ణువర్ధనరావు మాట్లాడుతూ వ్యాపారు రంగంలో మహిళలకు ఎదురై సవాలు గురించి వివరించారు. బలమైన సంకల్పం ఉన్నప్పుడే కష్టాన్ని ఇష్టంతో అధిగమించే మానసిక స్థైర్యం వస్తుందన్నారు. వ్యాపార రంగంలో రాణించాలంటే నిశిత పరిశీలన సమయస్ఫూర్తి, పట్టుదల అవసరమన్నారు. యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు మంచి ప్రణాళికతో వస్తే వ్యాపార రంగంలో తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ కల్యాణి మాట్లాడుతూ వ్యాపారులకు బ్యాంకు అందించే పెట్టుబడుల గురించి వాటిని ఎలా తీసుకోవాలో వివరించారు. జగ్గంపేట ప్రభుత్వం డిగ్రీ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ షేక్ దర్గా మదీనా వ్యాపారువేత్తలుగా ఎదిగిన మహిళలుగూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ పరుగు భాస్కరరెడ్డి, కవిసంధ్యా అధ్యక్షుడు డాక్టర్ శిఖామణి, దాట్ల దేవదానరాజు పలువురు అధ్యపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

ఆలమూరు : మండల పరిధి బడుగువానిలంక, నవాబుపేట, నర్సిపూడి, చింతలూరు, పెనికేరు కలవచర్ల గ్రామాలలో శనివారం ఆయా గ్రామ సర్పంచ్‌లు అత్తిలి ఉమావతి, బొక్కా గురుచంద్ర స్వరూప్, డెక్కపాటి పాప, గెద్దాడ వెంకట నారాయణ మూర్తి, కె.సత్యవతి, గానుగుల కృష్ణార్జునరావుల అధ్యక్షతన గృహనిర్మాణ లబ్దిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలులో అధికార్లు బృందం ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజులు సెజ్‌డేటా, 2016 ప్రజాసాధికార సర్వే ప్రకారం గతంలో మంజూరై నిర్మాణాలు కాని లబ్దిదారుల జాబితాపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ఎంపిటిసిలు, జన్మభూమి కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, వర్క్ ఇనస్పెక్టర్లు యడ్ల సత్యనారాయణ, పీతల సత్య శ్రీనివాస్, ఆయా గ్రామ కార్యదర్శులు ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎమ్.శివకుమార్, పి.రాజు, ఎస్. సత్తిబాబు, యు.రేణుక, ఆయా గ్రామ విఆర్వోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జగన్‌పై పిచ్చి పేలాపన పేలిన తెలుగు తమ్ముళ్ళను వదిలిపెట్టేది లేదు

గాజువాక: రాష్ట్ర ప్రతిపక్షనేత వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పిచ్చి పేలాపన పేలిన తెలుగు తమ్ముళ్ళను వదిలి పెట్టేది లేదని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మర్డపూడి పరదేశి హెచ్చరించారు. శనివారం పెదగంట్యాడ వైకాపా కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కర్నూలు జిల్లా నంద్యాలలో జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన భహిరంగ సభలో చంద్రబాబు నాయుడుపై జగన్ చేసిన విమర్శలను తెలుగు తమ్ముళ్ళు రాద్ధాంతం చేయడం దారుణమని అన్నారు. అసెంబ్లీలో ప్రతి పక్ష నాయకుడు జగన్‌ను అంతు చూస్తామని బెదిరించినప్పుడు తెలుగు తమ్ముళ్ళు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో సుమారు 600 హామీలను ఇచ్చి ఇప్పటికి నెరవేర్చని చంద్రబాబు నాయుడుని కాల్చిన పర్వాలేదు అన్న మాటలకి తెలుగు తమ్ముళ్ళు పిచ్చిపిచ్చి పేలాపనలు, కళ్ళుతాగిన కోతులా గెంతులేయడం, ఇష్టానుసారం జగన్ పై విమర్శలను చేస్తున్నారని, వారిని వదిలి పెట్టే సమస్యే లేదని హెచ్చరించారు. గతంలో అధికారులను సైతం నడిరోడ్డుపై తెదేపా నాయకులు చేయిచేసుకోవడం వనజాక్షి అనే యం.ఆర్.ఓ ను జుత్తు పట్టుకొని ఈడ్చి కొట్టారని, రావాణా శాఖ కమీషనర్ సుబ్రమణ్యంను టి.డి.పి యం.పీలు, ఎమ్మెల్యేలు నడిరోడ్డుపై కొట్టినప్పుడు తెలుగుతమ్ముళ్ళు ఎందుకు ఖండించ లేదని, పెదగంట్యాడ టిడిపి నాయకులు, కార్యకర్తలు కళ్ళు,చెవులు మూసుకున్నారా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బుసా సాధురెడ్డి, పల్లా పెంటారావు, సంపంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జయంతి



అమలాపురం : అమలాపురం మండలం పేరూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మట్టపర్తి పురుషోత్తమరాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నీల్ ఆర్మ్ స్ట్రాంగ్‌పై వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేసారు. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త బి.ఎస్.రాధమ్మ పాల్గొన్నారు. తొలుత నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ పైలట్‌గా, ప్రొఫెసర్‌గా, ఆవియేటర్‌గా అనేక సేవలందించిన మహా మనిషి అని అన్నారు. చంద్రునిపై కాలుమోపిన మొట్టమొదటి మానవుడు నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ అని కొనియాడారు. మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష నౌకలో ప్రయాణించిన శాస్త్రవేత్త నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ అని తెలిపారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణ, లక్ష్య సాధనలో విశేషమైన పట్టుదల, కృషి కలిగిన ఆర్మ్ స్ట్రాంగ్‌ను అంతరిక్ష యాత్రల గౌరవ పతాకం వరించిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరాజు మాట్లాడుతూ అపోలో-11 చంద్రయాత్రలో బయల్దేరి 1969 జూలై 20న నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ చంద్రునిపై కాలుమోపి చరిత్ర సృష్టించారన్నారు. ఈయన క్రమశిక్షణ, అకుంఠిత దీక్షకు ఎన్నో గౌరవ డాక్టరేట్లు పొందారని తెలిపారు. చంద్రునిపై ఆర్మ్ స్ట్రాంగ్ పాదాల ఆనవాళ్లు ఇప్పటికీ నిలిచే ఉన్నాయని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలు సీనియర్స్‌లో పి.వేణి ప్రథమ స్థానం, వాసర్ల బిందు ద్వితీయ స్థానం, జూనియర్స్‌లో బి.సౌమ్యశ్రీ ప్రథమ స్థానం, బి.భావన ద్వితీయ స్థానాలకు రాధమ్మ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో బొంతు గౌరీప్రసాద్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో సంస్కృత భాషా దినోత్సవ వేడుకలు







కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా కళాశాలల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో సంస్కృత భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో సంస్కృత భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ కో-ఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ సంస్కృత భాషాలో సర్వమానవాళికి ఎంతో ఉపయోగకరమైన వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు రచించబడ్డాయని వీటిని చదవడానికి భాష ఆవశ్యకమని, విద్యార్థులు మార్కులు కోసం కాకుండా భాషను నేర్చుకునే ఉద్యేశ్యంతో దేవభాషను నేర్చుకుని భాష ఔన్నత్యాన్ని కాపాడాలని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఇస్కాన్ మందిరం కృష్ణ భక్తి తత్వ ప్రచారకులుఅనంత శేషదాసు మాట్లాడుతూ సంస్కృత భాష అన్ని భాషలకు ఆధారమని, మానవుడు తనను తాను తెలుసుకున్నప్పుడే ఆనందంగా ఉండగలడని దీనికి సంస్కృత గ్రంథాలు ఎంతో ఉపకరిస్తాయని అయన అన్నారు. ఈ సంస్కృత భాషా దినోత్సవ వేడుకలలో నిర్వహించిన నీతి శ్లోక పఠనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల సంస్కృత విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థలచైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీఎస్.కృష్ణదీపక్‌రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ కె.కరుణ ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ సంస్కృత అధ్యాపకులు తెలుగు అధ్యాపకులుటి.తేజేశ్వరరావు.ఆర్.ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరిపంటపై వచ్చు తెగుళ్ళు గమనించి రైతులు నివారణ చర్యలు చేపట్టాలి

## -ఏ.ఓ. రమేష్ కుమార్



ఆలమూరు : వరిపంటపై వచ్చు తెగుళ్ళను గమనించి రైతులు వెంటనే నివారణ చర్యలను చేపట్టాలని, మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్. రమేష్ కుమార్ సూచించారు. మండల పరిధి నవాబుపేటలో శనివారం సర్పంచ్ బొక్కా గురుచంద్ర స్వరూప్ అధ్యక్షతన చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఓ. మాట్లాడుతూ ప్రస్తుతం దుబ్బు దశలో వున్న వరిపంటపై తాటాకు తెగులు సోకుతుందని గమనించడం జరిగింది. నివారణకు గాను క్లోరోఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ప్రొపినోఫాస్ 2.మి.లీ. లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. అనంతరం రైతులకు సూడోమోనాస్, అసోస్పిరిల్లం, వరిపొలం గట్లపై నాటుకోవడానికి ఎకరానికి 400 గ్రాములు కంది విత్తనాలు సర్పంచ్ చేతులుమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నామాల వీరవెంకట సత్యనారాయణమూర్తి, ఏఈఓలు చిన్నం భువనేశ్వరి, కె.కిషోర్‌బాబు, రైతులు శింగంశెట్టి శ్రీను, తాతపూడి గన్నియ్య, బోడపాటి సత్యనారాయణ, ఈత ఉమాకారస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

## - ఉపముఖ్యమంత్రి రాజప్ప



కాకినాడ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్రఉపముఖ్య మంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది కార్పొరేషన్ ఎన్నికలపై కోర్టుకు వెళ్ళినందున ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందన్నారు. కోర్టుతీర్పును అనుసరించి ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలవారికి సమన్యాయం జరిపేందుకు కృషి చేస్తుందన్నారు. ఇటీవల మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే పలు అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. హేతుబద్ధత కలిగిన ఆక్రమణలు క్రమ బద్ధీకరింకరించి 100గజాలలోపు స్థలాలకు పట్టాలు మాజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానంలో విశాఖలో స్వాధీనంలోఉన్న 50వేల మందికి, నంధ్యాలలో ఎన్నికల నియమావళిఅమలులో ఉన్నందున ఆక్రమణల క్రమమబద్ధీకరణపై సర్వే నిర్వహించి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. వివిధ కార్పొరేషన్‌ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో గంజాయి సాగు నాశనం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలోయ ఇసుక అక్రమ రవాణా జరగడంలేదన్నారు. పిర్యాదులు పరిష్కారానికి 1100 టోల్ ఫ్రీ నెంబరు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.ముద్రగడ విధానాన్ని పరిష్కరించేందుకు ముద్రగడ పాదయాత్ర చేసినా చేయకపోయినా రిజర్వేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రతిపక్షనేత జగన్ ముఖ్యమంత్రిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తన తప్పులను మరచి ఇతరులను విమర్శించడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్తిబాబు, కార్యాలయ కార్యదర్శి మందల గంగా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## అనుష్కతో పెళ్లి గురించి ప్రభాస్ క్లారిటీ..



బాహుబలి2తో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకొన్న యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్. బాహుబలి తర్వాత ప్రభాస్ పెళ్లి చేసుకొంటాడనే వార్తలు అప్పట్లో జోరందుకున్నాయి. బాహుబలి తర్వాత సాహో సినిమా ద ృష్టిపెట్టిన ప్రభాస్.. మరో ఏడాది అగాల్సిందేనని క్లారిటీ ఇచ్చాడు ఈ యంగ్ రెబల్‌స్టార్. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. అనుష్కతో పెళ్లి వార్తలు, ప్రభాస్‌కు పెళ్లి కూతురు కావాలి అని రానా చేసి ప్రకటన, తన పెళ్లిపై ప్రభాస్ వివరణ ఇచ్చాడు. బాహుబలి రిలీజ్ తర్వాత అనుష్కతో ప్రభాస్ అఫైర్ జోరుగా సాగుతున్నది. త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకొంటారు. అందుకే అనుష్క సినిమాలను అంగీకరించడం లేదు అని మీడియాలో గాసిప్స్ జోరుగా ప్రచారమయ్యాయి. అయితే ఆ రూమర్లపై ప్రభాస్, అనుష్క స్పందించి వాటిని ఖండించారు. అంతేకాకుండా తనపై ఇలాంటి వార్తలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని అనుష్క హెచ్చరించింది. అనుష్కతో పెళ్లి, అఫైర్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. సినీ సెలబ్రిటీలకు అలాంటి ఇబ్బందులు తప్పవు. అలాంటి రూమర్లు రావడం చాలా సహజం. ఇలాంటి వార్తలు వస్తాయని ముందే ఊహించాను. ఎవరైనా హీరో ఓ హీరోయిన్‌తో వరుసగా రెండు, మూడు సినిమాలు చేస్తే ఇలాంటి గాసిప్స్ రావడం చాలా సహజం అని ప్రభాస్ అన్నారు. మొదట్లో తనపై ఇలాంటి రూమర్లు వస్తే చాలా బాధపడే వాడిని. ప్రస్తుతం సర్వసాధారణమైపోయాయి కాబట్టి వాటిని పట్టించుకోవడం లేదు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి వార్తలు రాయడం సరికాదని బాధపడే వాడిని. ఇప్పుడు అలాంటి వార్తలను పట్టించుకోవడం లేదు అని ప్రభాస్ పేర్కొన్నారు.

## బాధ్యతగల పౌరుడిని..



నాన్నకు ప్రేమతో షూటింగ్ సందర్భంగా సేవా పన్ను చెల్లించలేదనే ఆరోపణలతో అందిన కాగ్ నోటీసులపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. వినోద రంగంలో సేవా పన్ను చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై కాగ్ నివేదికను కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవా పన్ను చెల్లించలేదంటూ జూనియర్ ఎన్టీఆర్‌కు, రణ్‌బీర్ కపూర్ నోటీసులు ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. టాలీవుడ్ చిత్రం 'నాన్నకు ప్రేమతో' సినిమాలో హీరోగా నటించిన ఎన్టీఆర్ లండన్‌కు చెందిన వైబ్రంట్ విజువల్ లిమిటెడ్ ప్రొడ్యూసింగ్ కంపెనీ నుంచి 2015లో రూ.7.33 కోట్లు పారితోషికంగా తీసుకున్నారని కాగ్ ఆ నివేదికలో పేర్కొంది. ఎక్స్‌పోర్ట్ ఆఫ్ సర్వీసు కింద పరిగణించి తాను చెల్లించాల్సిన రూ. 1.10 కోట్ల సర్వీసు పన్ను మినహాయించారని వివరిస్తూ జూనియర్ ఎన్టీఆర్‌కు నోటీసులు అందజేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ నోటీసులపై స్పందించారు. పలు దినపత్రికల్లో వచ్చిన సర్వీస్ టాక్స్ మినహాయింపు కథనంపై బాధ్యతాయుత పౌరుడిగా స్పందన తెలియజేయటం సబబు అని భావించాను. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలను వెల్లడించడం భావ్యమని భావిస్తున్నా. నాన్నకు ప్రేమతో చిత్రం లండన్‌లో రూపొందించడం జరిగింది. విదేశాల్లో అందించిన సేవలకు స్వదేశంలో సర్వీస్ టాక్స్ నిబంధనలు వర్తించవు అని చెప్పారు. దాంతో నాన్నకు ప్రేమతో సినిమా నిర్మాతల వద్ద సర్వీస్ టాక్స్ వసూలు చేయలేదు. 2016 లో ఇదే విషయంపై కాగ్ నుంచి వచ్చిన నోటీసులకు లిఖితపూర్వకంగా మా ఆడిటర్ స్పందించారు. ఆ స్పందన తర్వాత ఎలాంటి అధికారిక ఉత్తర్వులు గానీ, నోటీసులు గానీ అందలేదు చాలా సంవత్సరాలుగా ఆదాయపు పన్ను, సేవా పన్ను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాను. బాధ్యాయుత పౌరుడిగా నా చట్టపరమైన బాధ్యతలను ఎన్నడూ మరువలేదు. ఈ విషయంలో సంబంధిత అధికారుల నుంచి నాకు ఆదేశాలు అందితే అందుకు స్పందిస్తాను. నా వైపు నుంచి నేను చట్టపరంగా చెల్లించాల్సిన రుసుము ఏమైనా ఉంటే, అణా పైసలతో సహా చెల్లించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. చట్టమంటే నాకు ఎనలేని గౌరవం ఉంది అని ఎన్టీఆర్ తెలిపారు.

## అలా చేస్తే చెప్పుతో కొడుతా..



టాలీవుడ్‌లో వరుస సక్సెస్‌లతో దూసుకెళ్తున్న అందాల తారల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన కొద్ది రోజుల్లోనే అగ్రతారలతో జతకట్టింది. ప్రస్తుతం ప్రిన్స్ మహేశ్‌బాబుతో స్పైడర్, యువ హీరో బెల్లంకొండ శ్రీనుతో జయ జానకి నాయక చిత్రాల్లో నటిస్తున్నది. జయ జానకి నాయక చిత్రం ఆగస్టు 11న రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రముఖ టెలివిజన్ చానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడింది.. త్వరలో ప్రసారం కానున్న కార్యక్రమంలో పలు అంశాలను మీడియాతో పంచుకొన్నది. తొలి తెలుగు సినిమాలో నటించేటప్పుడు తెలుగు రాదు. మొదటి రోజు షూటింగ్‌లో డైలాగులు చెప్పలేక ఏడ్చాను. గాలివాటున అవకాశాలు రావడం లేదు. నాకు లభిస్తున్న పాత్రల వెనుక నా హార్డ్ వర్క్ ఉంది. ప్రేక్షకులు ఆదరించినంత కాలం నటిస్తూనే ఉంటాను అని రకుల్ చెప్పింది. టాలీవుడ్‌లో డ్రగ్స్ వ్యవహారంపై కూడా రకుల్ స్పందించింది. సమాజంలో జరిగిన దొంగతనం గురించి మీకు తెలుసా అనే విధంగా విచారణ జరుగుతున్నదని ఆమె అన్నారు. డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటులకు సంబంధం లేదని ఆమె అన్నారు. సినీ నటులు అనే సరికి ఈ కేసుపై ప్రజలు ఆసక్తిని చూపిస్తున్నారని పేర్కొన్నారు. చూడటానికి బాగానే ఉంటాను. అందంగా కనిపిస్తాను. కానీ ఇంతవరకు ఎవరూ ప్రపోజ్ చేయలేదు. ఒకరిద్దరు ప్రయత్నించినా వారికి వర్కవుట్ కాలేదు అని అఫైర్స్ గురించి రకుల్ చెప్పింది. తాను పెద్దలు కుదిర్చిన పెళ్లిని చేసుకోనని, ప్రేమ పెళ్లి చేసుకొంటానని ఆమె పెళ్లిపై స్పష్టం చేసింది. పురుషాధిక్యత సమాజంలో కొన్ని విషయాల్లో మహిళలు సర్దుకుపోక తప్పదని అన్నారు. నేను చేసుకోబోయే వ్యక్తికి సినిమాలు అంటే ఇష్టం ఉండాలి. మంచి హైట్ ఉండాలి. భోజన ప్రియుడై ఉండాలి. నువ్వు అలా ఉండాలి.. ఇలా ఉండాలి అంటే ఒప్పుకోనని రకుల్ చెప్పారు. నా జీవితంలో ఎవరైనా అడ్డంకులు స ృష్టించాలని ప్రయత్నిస్తే వారిని చెప్పుతో కొడతాను అని రకుల్ చెప్పారు.

## అమలాపాల్ అందాల ఆరబోత?



సుశీ గణేశన్ దర్శకత్వంలో జీవన్, మాళవిక, సోనియా అగర్వాల్, అబ్బాస్ నటించిన చిత్రం 'తిరుట్టుపయలే'. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ రూపుదిద్దుకుంటోంది. ఇందులో బాబిసింహా హీరోగా నటిస్తున్నారు. ప్రసన్న కీలకపాత్ర పోషిస్తున్నారు. అమలాపాల్ కథానాయిక. సుశీ గణేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. జూన్ 24వ తేదీన చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఇప్పటి వరకు దాన్ని 5 లక్షల మంది చూశారు. ఫస్ట్‌లుక్‌ను నటుడు విజయ్ సేతుపతి ఇటీవల విడుదల చేశారు. ఈ చిత్రంలో అమలాపాల్ ఎక్కువపాళ్లు అందాలు ఆరబోసినట్లు తెలుస్తోంది. కథానాయికగా ఈ సినిమా తనకు మరింత గుర్తింపు ఇస్తుందని కూడా ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అక్టోబరులో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు

## 'కొత్త కొత్త సినిమాలు చేయాలన్నది నా లక్ష్యం



ఈ రోజుల్లో సినిమా ఇండస్ట్రీలో రెమ్యూనరేషన్ అనే అంశం చాలా కీలకంగా మారింది. హీరో తీసుకునే రెమ్యూనరేషన్ బట్టే సినిమా బడ్జెట్ ఆధార పడి ఉంటుంది. హీరో స్థాయిని బట్టి, అతని సినిమాలకు అభిమానులు, ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను బట్టి సినిమా ఏ స్కేలులో తీయాలనే లెక్కులు వేస్తుంటారు. బాహుబలి సినిమా తర్వాత రానాకు ఎంత పేరొచ్చిందో... తను చేసిన భల్లాలదేవ పాత్రకు ఎంత గుర్తింపు వచ్చిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమా తర్వాత రానా రెమ్యూనరేషన్ అమాంతం పెరిగిందనే ప్రచారం జరిగింది. 'కొత్త కొత్త సినిమాలు చేయాలన్నది నా లక్ష్యం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేయాలంటే నా దగ్గర పది కథలున్నాయి. కానీ నేను అలాంటి దారిలో వెళ్లాలను కోవడం లేదు..... సినిమా కథ, తన పాత్ర గురించే తప్ప రెమ్యూనరేషన్ గురించి అసలు పట్టించుకోవడం లేదు. బాహుబలి.. ఘాజీ లాంటి సినిమాలు ఎప్పుడో కానీ రావు. 'ఘాజీ' తీయడం పెద్ద రిస్క్. కొత్త సినిమా చూపించాలనే తపనతో నిర్మాత ముందుకొచ్చినప్పుడు నటుడిగా నేను సపోర్టివ్వాలి. అందుకే పారితోషికం గురించి మాట్లాడలేదు. ఆ మాటకొస్తే నేను చేసే ప్రతి సినిమాకూ రిలీజ్ తర్వాత లాభాలొస్తే వాటా తీసుకుంటాను. నేనసలు సినిమా మొదలయ్యే ముందు రెమ్యూనరేషన్ గురించే మాట్లాడను. కొత్త తరహా సినిమాలు తీయడం రిస్క్. నిర్మాత ఆ రిస్క్ తీసుకోవడానికి రెడీ అయినప్పుడు నేను ఆర్టిస్టుగా ముందుకు రావాలి. ఘాజికి అడ్వాన్సేమీ తీసుకోకుండా ఐదు నెలల డేట్లిచ్చాను. నిర్మాతలు చాలా హ్యాపీ'' " అని బాహుబలి తర్వాత ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. అదే పద్ధతిని ఇప్పుడు కూడా పాటిస్తున్నట్టే ఉన్నాడు. చిత్రానికి నిర్మాతలు మరీభారీగా పెట్టకపోయినా దాదాపు 11 కోట్ల పెట్టుబడి పెట్టారు. అయితే డైరెక్టర్ తేజకి, హీరో రానాకీ ఈ చిత్రంలో పావలా వాటా ఇచ్చేట్లు నిర్మాతలు ముందే ఒప్పందం చేసుకునే ఈ సినిమాని సెట్స్ మీదకి తీసుకెళ్లారు. ఇక సినిమా స్టార్ట్ చేసిన తర్వాత సినిమాకి మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## ఒక్క హిట్టు ఇవ్వు బాసూ..



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తన కెరీర్‌లో ఎన్నడూ లేని గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఇటీవల ఆయన రూపొందించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందుతున్నాయి. ఆయన ఎంచుకున్న కథలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. ఒకప్పుడు గులాబీ, అంతఃపురం, మురారీ, నిన్నే పెళ్లాడుతా లాంటి చిత్రాలతో బాక్సాఫీస్‌ను దడదడలాడించాడు కృష్ణవంశీ. ఆయన సినిమాలు వస్తున్నాయంటే ఫ్యామిలీ ఆడియెన్స్‌లో పండుగ వాతావరణం నెలకొని ఉండేది. కానీ వరుసగా చిత్రాలు ఫ్లాప్ కావడంతో కృష్ణవంశీలో క్రియేటివి కనిపించడం లేదనే ఆందోళన సినీ అభిమానుల్లో వ్యక్తమవుతున్నది. టాలీవుడ్‌లో సంచలనం స ృష్టించిన శివతో పాటు అనేక చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేస్తూ.. గులాబీ చిత్రంతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత ఆయన రూపొందించిన నిన్నే పెళ్లాడుతా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన సింధూరం విమర్శకులను మెప్పించింది. అంతఃపురం, సముద్రం, ఖడ్గం లాంటి వైవిధ్యమైన చిత్రాలు ఆయన దర్శకత్వ ప్రతిభకు అద్దం పట్టాయి. సరైన హిట్టు లేక సతమతమవుతున్న ప్రిన్స్ మహేశ్‌కు మురారీ రూపంలో బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. ఇలా దూసుకుపోతున్న సమయంలో చక్రం, డేంజర్ చిత్రాలు కృష్ణవంశీ జోరుకు కళ్లెం వేశాయి.

# లంకను చుట్టేసిన కోహ్లీ సేన

## • శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : 183 • రెండో ఇన్నింగ్స్: 209/2



కొలంబో: భారత్-శ్రీలంకల మధ్య జరుగుతున్న రెండో టెస్టుపై కోహ్లీ సేన పూర్తి పట్టు సాధించింది. అద్భుతం జరిగితే తప్ప శ్రీలంక ఓటమి దాదాపు ఖరారైపోయినట్లే. రెండో టెస్టు మూడో రోజు ఆటలో భారత జట్టు.. ప్రత్యర్థి ఆటగాళ్లపై సంపూర్ణ ఆధిపత్యం కనబరిచింది. దీంతో మూడో రోజు తొలి సెషన్‌లోనే లంక తొలి ఇన్నింగ్స్ చాప చుట్టేసింది. అశ్విన్ స్పిన్ మాయాజాలం ముందు లంకేయులు నిలువలేక.. పెవిలియన్‌కి క్యూ కట్టారు. మొదటి ఇన్నింగ్స్‌లో లంక 183 పరుగులకే కుప్పకూలడంతో భారత్‌కు 439 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను 622/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తక్కువ పరుగులకే లంక ఔట్ కావడంతో ఫాలో ఆన్ ప్రారంభించిన లంక.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది.

**కుశాల్ మెండిస్ శతకం**

లంచ్ విరామం తర్వాత ఫాలోఆన్ ఆరంభించిన లంకకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 3వ ఓవర్లోనే ఓపెనర్ ఉపుల్ తరంగ వికెట్ కోల్పోయింది. ఆ స్థానంలో వచ్చిన మెండిస్ మరో ఓపెనర్ కరుణరత్నేకి అండగా నిలిచాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధశతకాలు నమోదు చేశారు. అనంతరం శతకం సాధించి దూకుడు మీదున్న మెండిస్‌ని పాండ్య పెవిలియన్‌కి పంపాడు. 54.5వ ఓవర్ వద్ద హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో మెండిస్(110) సాహాకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

**అశ్విన్ ఖాతాలో 5 వికెట్లు**

భారత బౌలర్ రవిచంద్రన్ అశ్విన్.. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, జడేజా, షమి చెరో రెండు వికెట్లు తీశారు. లంక తొలి ఇన్నింగ్స్‌లో నిరోషన్ డిక్వెల్లా(51) తప్ప ఏ ఒక్కరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు.

రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన లంకను ఆదిలోనే ఉమేశ్ దెబ్బతీశాడు. ఓపెనర్ తరంగ(2) వికెట్ తీసి లంకను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత కరుణరత్నే-మెండిస్ జోడీ భారత్ ఆధిపత్యాన్ని తగ్గించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి లంక రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేయగా, ఇంకా 230 పరుగులు వెనుకబడే ఉంది.

# మెగాస్టార్‌తో...

## ఎంపీ కవిత సెల్ఫీ



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ ఆవరణమంతా సందడిగా కనిపించింది. ఉల్లాసభరితంగా ఆహ్లాదకరంగా దర్శనం ఇచ్చింది. శనివారం పోలింగ్ నేపథ్యంలో ఓటు వేసేందుకు ఢిల్లీకి వచ్చిన తెలుగు ప్రాంతాల ఎంపీలు మరింత ఆకర్షణీయంగా కనిపించారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఒకరినొకరు సరదాగా పలకరించుకున్నారు. వీరిలో ముఖ్యంగా టీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత మరింత ఆకట్టుకున్నారు. తనకు ఎదురైన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి నమస్కారాలు చేస్తూ ముందుకు వెళ్లిన ఆమె కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు చిరంజీవితో సరదాగా కనిపించారు. ఆయనతో కలిసి సెల్ఫీ దిగారు. కవితతోపాటు ఇతర ఎంపీలు కూడా చిరుతో సెల్ఫీలు దిగారు. ఓటింగ్ అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల ప్రకారం బీజేపీ అభ్యర్థి వెంకయ్యనాయుడికే తాము ఓటు వేశామని చెప్పారు. ఇక ఎంపీ కవిత చిరంజీవితో కలిసి దిగిన సెల్ఫీని ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ ఫ్యాన్ మూమెంట్ విత్ మెగాస్టార్ అంటూ ట్వీట్ చేశారు.

# గీతం లో "ఎండోకాన్ " దంత వైద్యుల సదస్సు ప్రారంభం




విశాఖపట్నం : గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఎండోడాంటిక్స్ మరియు కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఎండోకాన్ 2017 దంత వైద్యుల సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి దంత వైద్య నిపుణులు హాజరైన ఈ సమావేశాలను గీతం విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. వైద్య రంగం పురోభివృద్ధి సాధిస్తున్న కొద్దీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చినప్పుడే దాని ప్రయోజనం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వైద్యులు విలువలకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య రక్షణ ప్రజలకు భారం కాని విధంగా మానవతా దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలలో ఎండోడాంటిక్స్ లో వస్తున్న సరికొత్త విధానాలపై పంజాబ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండో డాంటిక్స్ అధ్యక్షుడు డాక్టర్ విమల్ కె సిక్రి, అమెరికన్ అకాడమి ఆఫ్ కాస్మొటిక్ డెంటిస్ట్రీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ భువనేశ్వరన్, ఎమ్‌జిఆర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.గోపికృష్ణ, ఆర్మీ కాలేజి ఆఫ్ డెంటల్ సైన్సెస్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మమతా కౌశిక్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, నిర్వాహక కమిటి ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎమ్.జ్యోతి, కార్యదర్శి ప్రొఫెసర్ కె.శిరీష, సంయుక్త కార్యదర్శి ప్రొఫెసర్ సిహెచ్.ఉమ తదితరులు హాజరై సమావేశాల వివరాలను వెల్లడించారు. సమావేశాలను రెండవ రోజైన ఆదివారం నాడు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండో డాంటిక్స్ (ఐఎసిడిఇ) సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.


# డ్రయిన్లను సత్వరం పూర్తి చేయాలి



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని జోన్-2 కు చెందిన డ్రయిన్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి సత్వరం పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో శనివారం మద్దిలపాలెం డిపో నుండి సి.యం.ఆర్ ఫంక్షన్ హాలు వరకు జరుగుతున్న డ్రెయిన్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భమగా రహదారులను సక్రమంగా నిర్వహించడానికి, మురుగు, వర్షం నీరు ప్రవహించడానికి వీలుగా కాలువల నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెట్రోల్ బంక్, మిట్ బిషి కంపెనీలకు చెందిన ఆక్రమణలను తొలగించి రహదారి సౌకర్యం, కాలువ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

గ్రీన్ బెల్టుకు అవరోధంగా లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలను నాటాలని పేర్కొన్నారు. కాలువ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో జోనల్ కమిషనర్ నల్లనయ్య, డి.ఇ పద్మావతి, ఏసిపి వెంకటేశ్వరరావు, డి.ఇ కుమార్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్ ఎమ్మెల్యే అరెస్టు



దిల్లీ: దిల్లీ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఆప్ ఎమ్మెల్యే సురేంద్ర సింగ్‌ను పోలీసులు అరెస్టుచేశారు. ప్రభుత్వ ఆస్తులను పాడుచేస్తున్నారంటూ నమోదైన కేసు విచారణకు ఆయన కోర్టులో హాజరుకాకపోవడంతో పోలీసులు ఈ రోజు అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం పటియాలా న్యాయస్థానంలో హాజరు పరచగా.. ఈ నెల 17 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

హోర్డిం గులు, పోస్టర్లు అతికిస్తూ ప్రభుత్వ ఆస్తులను పాడుచేస్తున్నారంటూ నార్నియా ప్రాంత వాసులు ఆయనపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గతంలో నకిలీ డిగ్రీ సర్టిఫికేట్ వివాదంలోనూ సురేంద్ర సింగ్ వార్తల్లోకెక్కారు.

# మరణం లేని మహా దర్శకుడు దాసరి

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



విజయవాడ: మరణం లేని మహా దర్శకుడు దాసరి నారాయణరావు అని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. దాసరి అటు చిత్ర పరిశ్రమ, ఇటు రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. మహానటి సావిత్రి సాహిత్య, సాంస్కృతిక కళాపీఠం, సంక్షేమ సంఘం, విజయవాడ కళాపీఠం, సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో దాసరి నారాయణరావు విగ్రహాన్ని, మహానటి సావిత్రి బుక్ ఆఫ్ రికార్డ్స్-2017 పుస్తకాన్ని సినీనటి వాణిశ్రీతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలపై దాసరి సినిమాలు తీశారని అన్నారు. కళామతల్లిని గౌరవించిన దాసరి విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు తీసిన 151 చిత్రాలకు గుర్తుగా 151 మంది కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ 'ఫ్యాక్షన్' ఆనవాళ్ళు బయట పడుతున్నాయి

- వైకాపా నేతలకు మతిభ్రమించింది - కర్నూలు ఓటమి భయంతోనే దిగజారుడు మాటలు
- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- 41వవార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ (కుట్టా)



విశాఖసిటీ: దేశంలోనే ఫ్యాక్షన్ సంస్కృతికి నిలయమైన కడప జిల్లా పులివెందులకు చెందిన వైఎస్ కుటుంబంలో పుట్టి, పెరిగిన వైఎస్ జగన్‌లో ఫ్యాక్షిన్ ఆనవాళ్ళు బయటపడుతున్నాయని, జగన్ మేకవన్నె ఫ్యాక్షనిస్టు అని గ్రేటర్ విశాఖ 41వవార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ (కుట్టా) ఆరోపించారు. కర్నూలులో జరిగిన వైఎస్సార్‌సీపీ బహిరంగసభలో ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన అనుచిత వ్యాక్యలకు నిరసనగా 41వవార్డులో జగన్ దిష్టిబొమ్మను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు యువ నాయకుడు కార్తీక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడి, గౌరవప్రదమైన హోదాలో ఉన్న ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై అనుచితంగా వ్యాక్యనించడం చట్టరీత్యానేరమని అన్నారు.

ఫ్యాక్షన్ కుటుంబంలో పుట్టిన జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు నాంది పలుకుతు న్నారని ఆయన ఆరోపించారు. జగన్‌తో పాటు ఆ పార్టీ నాయకులంతా మతిభ్రమించినట్లు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కర్నూలులో జరగబోవు ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి ఓటమి భయంతోనే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు.

ఇటువంటి ఫ్యాక్షనిస్టులు సమాజంలో ఉంటే మరిన్ని హత్యా రాజకీయాలు చోటు చేసుకుంటాయి. కనుక జగన్ లాంటి వారిని జైల్లో పెట్టాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేస్తున్నానని కార్తీక్ ఆరోపించారు. అనంతరం జగన్ దిష్టి బొమ్మను రోడ్డుపై దగ్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో కార్తీక్(కుట్టా)తో పాటు వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధ్, అజయ్‌బాబు మరియు టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు కుటుంబాల్లో

# ఆధార్ ఆనందాలు !



బెంగళూరు : మొన్న ఛత్తీస్‌గఢ్, నిన్న హరియాణాలో రెండు వేర్వేరు కుటుంబాల్లో ఆధార్ ఆనందాలు వెల్లివిరియగా.. నేడు తెలుగు రాష్ట్రాలకు చెందిన మూడు కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. ఎప్పుడో కొన్నేళ్ల క్రితం కుటుంబాలకు దూరమైన ముగ్గురు దివ్యాంగ యువకులను ఆయా కుటుంబాలకు చేరువ చేసింది. బెంగళూరులోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ప్రాంతీయ కార్యాలయం ఈ ఏడాది మే 28న ఆధార్ నమోదు డ్రైవ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బళ్లారిలోని ప్రభుత్వం నిర్వహిస్తున్న అనాథాశ్రమంలోనూ ఈ కార్యక్రమం చేపట్టింది. ఇక్కడ ముగ్గురు యువకుల ఆధార్ వివరాలను నమోదు చేయడానికి ప్రయత్నించగా.. అప్పటికే వారి వివరాలు ఆధార్‌తో అనుసంధానం అయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో వారి వివరాలు తెలుసుకోగా.. వారి నివాసాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నట్లు తేలింది.

దీంతో ఆధార్ అధికారులు స్థానిక అధికారుల సాయంతో ఇవాళ వారి కుటుంబాలకు చేరువ చేశారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన కల్యాణ్ (14) గతేడాది అక్టోబర్‌లో అనాథాశ్రమంలో చేరాడు. ఆధార్ నమోదు చేసే సమయంలో అప్పటికే బోయిన కల్యాణ్ పేరిట వివరాలు నమోదై ఉండడంతో వాళ్ల తల్లిదండ్రులకు సమాచారం అందించారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com